# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.24-11-2006** శుక్రవారము ఉదయం: **10.30** గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: **16-11-2006.**

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

<u>ఎ జెం డా</u>

**1/354-** ది.**06-10-06** శుక్రవారము ఉదయం గం.**10.30**ని॥లకు, ది.**07-10-06** శనివారము ఉదయం గం.**10.30**ని॥లకు మరియు ది.**09-10-06** సోమవారము మధ్యాహ్నం గం.**2.30**ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/355- కౌన్సిల్ వారి తీర్మానము నెం.119, తేది.18-07-2003 మరియు కౌన్సిలు తీర్మానము నెం.1 ది.28-04-2005 ద్వారా అసిస్టెంటు కమీషనర్ల ప్రమోషనుకు ఫీడరు కేటగిరి అయిన అకౌంటెంటు/మేనేజరు/అడిషనల్ అకౌంటెంట్ పోస్టులలో పనిచేయుచున్న వ్యక్తులతో తయారు చేయబడిన కౌన్సిలు వారు ఆమోదించిన ప్యానల్‌లోని వారైన శ్రీ యన్. శ్రీ రామమూర్తి మరియు శ్రీ యం.జె.బి.పటేల్, అసిస్టెంట్ కమీషనర్లుగా ది. 31-07-2006న పదవీ విరమణ చేసినందున మరియు శ్రీ పి.గోపాలరావు, అసిస్టెంటు కమీషనరుగా పనిచేయుచూ ది. 28-02-2005న పదవీ విరమణ చేసినందుననూ, ప్రస్తుతము మూడు అసిస్టెంటు కమీషనరు పోస్టులు ఖాళీలు ఏర్పడినందున, సదరు పోస్టులను భర్తీ చేయుటకు ప్రస్తుతము ఫీడరు కేటగిరి పోస్టులయిన అకౌంటెంటు/మేనేజరు/అడిషనల్ అకౌంటెంటు పోస్టులలో పనిచేయు వ్యక్తులతో అసిస్టెంటు కమీషనరు పోస్టులను భర్తీ చేయవలసిన అవసరము వున్నది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.8, తేది. 29-05-2006 ద్వారా శ్రీమతి బి.దమయంతి, అడిషనల్ అకౌంటెంట్ మరియు శ్రీ ఎ.మధుసూధనరావు, మేనేజరు పోస్టులలో పనిచేయుచున్న వ్యక్తులతో కౌన్సిల్ వారు ఆమోదించిన ప్యానల్‌ను అసిస్టెంటు కమీషనరు పోస్టులను భర్తీ చేయుటకు గానూ గవర్నమెంటు వారికి ఆమోదము కొరకు పంపడమైనది.

ప్రస్తుతము మరియొక అసిస్టెంటు కమీషనరు పోస్టు ఖాళీని పూర్తి చేయుటకు గాను ఈ క్రింది ప్యానల్‌ను తయారు చేయడమైనది.

| వ.నెం. | ఉద్యోగి పేరు | హోదా |
|---|---|---|
| 1 | శ్రీ బి.వి.యస్.నాగరాజు | అకౌంటెంట్ (ప్రస్తుతము వర్కింగ్ ఎరెంజిమెంట్స్‌పై అసిస్టెంటు కమీషనరు-1గా పనిచేయుచున్నారు) |

పైన పేర్కొనబడిన శ్రీ బి.వి.యస్.నాగరాజు, అకౌంటెంటు ప్రస్తుతము ఖాళీగా వున్న అసిస్టెంటు కమీషనరు పోస్టులోనికి ప్రమోషనుపై నియమించుటకునూ, ప్రస్తుతము ఉన్న అసిస్టెంటు కమీషనరు పోస్టు ఖాళీని భర్తీ చేయుటకు ప్రభుత్వము వారి అనుమతిని కోరుటకునూ ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందించిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.సి1-5788/1993)

**3/356-** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని **122**వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు

**4/357–** విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక ఖాళీ స్థలములు నిరుపయోగముగా వుండి, వాటిపై ఏ విధమైన ఆదాయము రాకపోవుటయే గాక కొంత మేర ఆక్రమణలు జరుగుటకు అవకాశము కూడా కలదనియూ,

అందుపై సదరు ఖాళీ స్థలములు అతి విలువైనవి అయి వుండి, వాటిపై ఏ విధమైన ఆదాయము రాకపోవుటచే సదరు స్థలములలో కొన్నింటిని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకొనుటకుగాను అందు వివిధ రకములైన ఆదాయ వనరులు ఇచ్చు నిర్మాణములు చేపట్టవలసిన అవసరము ఎంతైనా కలదనియూ,

కావున సదరు స్థలములను పై విధముగా అభివృద్ధిచేయు క్రమములో ప్రస్తుతము కార్పొరేషన్ వారి ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వముచే ప్రోత్సహించబడుచున్న ప్రైవేటు సంస్థల భాగస్వామ్యముతో PPP విధానములో (పబ్లిక్- ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్) అత్యాధునిక షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లు, రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ అఫ్ మార్కెట్స్ మొదలగు నిర్మాణములు చేపట్టి కార్పొరేషన్‌కు ఆదాయ వనరులు వచ్చుటకు హైదరాబాద్ మరియు విశాఖ నగరములలో PPP విధానములో చేపట్టిన చర్యలను స్ఫూర్తిగా తీసుకొని ఇచ్చుట కూడా తగిన చర్యలు తీసుకొనబడుచున్నవనియూ,

అందుకుగాను ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ నందు గల **3248.76** చ॥ గజముల స్థలము ప్రస్తుతము దాదాపు నిరుపయోగముగా వుండి ఏ విధమైన ఆదాయము రాక నివాసయోగ్యముగా లేక పోవుట వలన సదరు స్థలము యందు మెగా షాపింగ్ మాల్ మల్టీప్లెక్స్ థియేటర్స్, ఫుడ్ కోర్ట్స్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్‌లను 33 సం.ముల లీజు BOT పద్ధతిపై (బిల్ట్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) నిర్మించుట కొరకు ఈ క్రింది అధికారులతో PPP కమిటీ ఏర్పాటు చేయుట జరిగినది.

**1)** కమీషనర్ .. కమిటీ ఛైర్మన్; **2)** చీఫ్ ఇంజనీర్ .. మెంబర్; **3)** ఎడిషనల్ కమీషనర్(ఆర్)..మెంబర్;
**4)** సిటీ ప్లానరు .. మెంబర్; **5)** ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ .. మెంబర్

అందుపై వివిధ ప్రభుత్వ సంస్థలకు మరియు వివిధ జిల్లాల అడ్మినిస్ట్రేషన్స్‌కు కన్సల్‌టెంట్‌గా వ్యవహరిస్తున్న APITCO (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ టెక్నికల్ కన్సల్‌టెన్సీ ఆర్గనైజేషన్) హైదరాబాద్ వారికి కన్సల్‌టెన్సీ బాధ్యతలను అప్పగించుట జరిగినదనియూ, తదుపరి ది.**24-4-2006**న ఆసక్తి గల బిడ్డర్స్ నుండి EOI (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ను కోరుచూ పత్రికా ప్రకటన ఇచ్చుట జరిగియున్నది.

సదరు EOI పత్రికా ప్రకటనకు స్పందనగా అప్లికేషన్ ఒక్కింటికి రూ.**2,000/-**లు చొప్పున **21** మంది బిడ్డర్స్ బిడ్ అప్లికేషన్స్ కొనుగోలు చేసినారనియూ,

తదుపరి పూర్తి చేసిన అప్లికేషన్స్ ఆఫీసుకు సమర్పించుటకు నిర్ణీత గడువైన ది.**10-05-2006** లోపల **14** మంది బిడ్డర్స్ అప్లికేషన్స్ దాఖలు చేసినారనియూ,

అందుపై సదరు **14** మంది బిడ్ అప్లికేషన్‌లను ది.**10-05-2006**న పి.పి.పి కమిటీ సమక్షములో తెరచి, పరిశీలన జరిపి షార్ట్ లిస్టు తయారు చేయుటకై APITCO కన్‌సల్‌టెన్సీ, హైదరాబాద్ వారికి రిఫర్ చేయుట జరిగినదనియూ, అందుపై APITCO కన్సల్‌టెంట్స్ వివిధ అంశములను పరిశీలించిన సమర్పించిన షార్ట్ లిస్టెడ్ బిడ్స్ వివరములను ది.**21-06-2006**న జరిగిన కమిటీ మీటింగ్ నందు వుంచి సదరు షార్ట్ లిస్టెడ్ ప్రక్రియలో సెలక్టైన **10** మంది బిడ్డర్స్‌ను ఒక్కొక్కరు రూ.**25,000/-**లు చెల్లించి RFP (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) డాక్యుమెంట్స్ కొనుగోలుచేసి బిడ్స్ దాఖలు చేయవలసినదిగా కోరడమైనది.

అందుపై ఒక్కొక్క RFP డాక్యుమెంట్‌కు రూ.**25,000/-**లు చెల్లించి 6గురు బిడ్డర్స్ కొనుగోలు చేయడమైనది.

అందుపై ది.**24-5-2006**న సదరు బిడ్డర్స్‌తో ప్రీబిడ్ మీటింగ్ ఏర్పాటు చేయుట జరిగినదనియూ తదుపరి ఒక్కొక్క బిడ్డర్ రూ.**50,000/-**లు ప్రాసెసింగ్ ఫీజుగా చెల్లించుచూ, తమ తమ కంపెనీల తరపున **1)** టెక్నికల్ ప్రపోజల్, **2)** బిజినెస్ ప్రపోజల్, **3)** ఫైనాన్షియల్ ప్రపోజల్స్ గల సీల్డ్ కవర్లు ఈ క్రింది వారు దాఖలు చేసినారు :

**1)** ఇండో ఆఫ్రికన్ ఇండస్ట్రీస్, హైదరాబాద్,
**2)** విసు ఇంటర్నేషనల్, హైదరాబాద్ .

అందుపై ది.**07-08-2006** న జరిగిన కమిటీ మీటింగ్ నందు సదరు బిడ్డర్స్ సమర్పించిన కవర్-**1**(టెక్నికల్ ప్రపోజల్)ను బిడ్డర్స్ సమక్షమున ఓపెన్‌చేసి, వారు సమర్పించిన ప్రజెంటేషన్స్‌ను పరిశీలించి ఎపిట్కో వారి సహకారముతో షార్ట్ లిస్టెడ్ చేయగా, శ్రీ విసు ఇంటర్నేషనల్, హైదరాబాద్ వారు సదరు

ఇవల్యూషన్ రిపోర్టు నందు అవసరమైన టర్నోవరు మరియు నెట్‌వర్క్ లేని కారణమున వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించుట జరిగినది.

మెస్సర్స్ ఇండో ఆఫ్రికన్ ఇండస్ట్రీస్, హైదరాబాద్ వారు సదరు ఇవల్యూషన్ రిపోర్టులో పాసై నందున వారిని ది.**26-8-2006**న జరుగబోవు ఫైనల్ బిడ్ మీటింగ్‌కు కవర్-**2**, కవర్-**3** ఓపెన్ చేయుట కొరకై ఆహ్వానించుట జరిగినది.

తదుపరి ది.**26-8-2006**న జరిగిన కమిటీ ఫైనల్ బిడ్ మీటింగ్‌లలో సదరు బిడ్డర్ సమక్షములో (మెస్సర్స్ ఇండో ఆఫ్రికన్ ఇండస్ట్రీస్, హైదరాబాద్ ) కవర్-**2** బిజినెస్ ప్రపోజల్ మరియు కవర్-**3** ఫైనాన్సియల్ ప్రపోజల్‌లను ఓపెన్‌చేసి వాటిని పరిశీలించి చివరగా ఎవల్యూషన్ రిపోర్టు కొరకు ఎపిటిక్కో కన్సల్‌టెంట్ వారికి పంపుట జరిగినది.

అందుపై సదరు ఎపిటిక్కో కన్సల్‌టెంట్ వారు ఈ క్రింది విధముగా ఇవల్యూషన్ రిపోర్టు ఇచ్చియున్నారు : ఇండో ఆఫ్రికన్ ఇండస్ట్రీస్ సంస్థ టెక్నికల్ బిజినెస్ ప్రపోజల్స్‌ను దాటి అత్యధిక ఫైనాన్షియల్ బిడ్‌గా వచ్చినది.

ఆఫీసు ఆర్.ఎఫ్.పిలో ప్రతిపాదించిన ముఖ్యమైన స్పెసిఫికేషన్స్ సదుపాయములను ఇండో ఆఫ్రికన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు తమ ప్రతిపాదనలో ఇంచుమించుగా అంగీకరించియున్నారు.

**3248** చ॥ గ॥ల స్థలములో **70,000** చ॥ అడుగుల బిల్ట్ అప్ ఏరియాలో సెల్లార్, సబ్-సెల్లార్ టూ-వే పార్కింగ్‌తో **18** నెలల్లో ప్రతిపాదిత ప్రాజెక్టును రూ.**10.50** కోట్లు ఖర్చుతో (నిర్ణీత సొమ్ము కంటే రూ.**50** లక్షలు అదనపు ఖర్చుతో) పూర్తి చేసెదమని తెలియజేసినారు.

| | | |
|---|---|---|
| సైటు బేసిక్ మార్కెట్ వాల్యూ | .. | రూ.**6,750** చ॥ గ॥ ఒక్కింటికి |
| మొత్తము సైట్ ఏరియా | .. | రూ.**3248.76** చ॥ గ॥ |
| మొత్తము బేసిక్ మార్కెట్ వాల్యూ | .. | రూ.**2,19,29,130/-**లు |

సదరు సంస్థ యొక్క వార్షిక టర్నోవర్ రూ.**466.24** కోట్లు, సదరు బిడ్డర్ తన ప్రపోజల్ నందు ఈ క్రింది ఆర్థిక వనరులు కార్పొరేషన్‌కు చెల్లించుటకు అంగీకరించియున్నారు.

| | | |
|---|---|---|
| **1)** ప్రాజెక్టు డెవలప్‌మెంట్ ఛార్జీగా (**1%** ఆఫ్ ప్రాజెక్ట్ కాస్ట్) | .. | రూ. **10,50,000/-** |
| **2)** లీజు ఎమౌంట్ (**5%** బేసిక్ మార్కెట్ వ్యాల్యూ) రూ.**10,96,456/-** తదుపరి ప్రతి సం.ము **5%** పెంపుదలతో **33** సం.ములకు వచ్చు మొత్తము | .. | రూ.**8,77,86,402/-** |
| **3)** **4**వ సం.ము నుండి రూ.**11** లక్షలతో మొదలై సం.మునకు **5%** పెంపుదలతో **30** సం.ములకు .. వచ్చు ఎడిషనల్ డెవలప్‌మెంట్ ప్రీమియమ్ (ఎ.డి.పి.) లేదా వారి సాలుసరి ఆదాయములో **3%** రూ. ఏది ఎక్కువ అయినచో అది. | .. | రూ.**7,87,15,000/-** |
| | | రూ.**16,75,51,402/-** అనగా షుమారు **17** కోట్ల రూపాయలు |

కావున, సదరు షాపింగ్ మాల్, మల్టీప్లెక్స్ ప్రాజెక్ట్ నిర్మించుటచే వచ్చు ఆదాయ వనరులను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌ను మరియు టూరిజంపరంగా కార్పొరేషన్‌కు వచ్చు లాభములను కూడా దృష్టిలో పెట్టుకొని పై ప్రాజెక్టును బి.ఓ.టి (బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) విధానములో **33** సం.ములకు లీజుకు ఇచ్చుచూ, **33** సం.ముల తరువాత సదరు మొత్తము భూమిని అందులోని సంస్థ కట్టడాలతోసహా కార్పొరేషన్ వారు తిరిగి స్వాధీనము చేసుకొను షరతులపై అనుమతిస్తూ, ఆమోదము కొరకు ప్రభుత్వము వారిని కోరు విషయములో తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి**2-44842/05-2**).

(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.**287**, తేది: **07-10-2006** నందు వాయిదా వేయడమైనది)

**5/358-** విజయవాడ పట్టణ మున్సిపల్ లిమిట్స్‌ను పెంచుటలో (ఎక్స్‌టెన్షన్) భాగంగా పూర్వపు కౌన్సిలు వారి తీర్మానము నెం. 866, తేది. 9-8-78, మరియూ ప్రభుత్వము వారి జి.ఓ. యం.యస్ నెం.125, ఎం.ఎ., తేది.10-2-81 మరియు ప్రభుత్వం వారి మెమో నెం. 2489/MA, తేది. 19-2-81, మరియు జిల్లా కలెక్టరు గారి ఉత్తర్వులు Rc.No. 9083/79, తేది. 27-9-79 ప్రకారముగా 1) భవానీపురం, 2) పటమట, 3) గుణదల గ్రామములను తేది. 10-2-81 నుండి మున్సిపల్ పరిధిలోకి తీసుకొనుట జరిగినదనియు,

తదుపరి CR.No. 2190, తేది. 27-3-81 ప్రకారం పాయకాపురం పార్ట్ మరియూ కుందావారి కండ్రిక గ్రామాలను కూడా మున్సిపల్ లిమిట్స్‌లో కలుపవలసినదిగా ప్రభుత్వము వారిని కోరగా ప్రభుత్వము వారు సదరు ప్రతిపాదనను అంగీకరిస్తూ ఇచ్చిన G.O.Ms.No.347, తేది. 19-7-85 ఉత్తర్వుల ప్రకారము మరియు అందుకు అంగీక రిస్తూ కౌన్సిలు వారు చేసిన తీర్మానము నెం. 184, తేది. 29-8-85 ప్రకారముగా కుందావారి కండ్రిక పార్టు మరియు పాయకాపురం పార్టులను విజయవాడ మున్సిపల్ పరిధిలో చేర్చుకొనుట జరిగినదనియూ,

అందుపై పాయకాపురం, మరియూ కుందావారి కండ్రికలలో మిగిలిన భాగములను కూడా విలీనము చేసుకొనుటకు ఎటువంటి అభ్యంతరము లేదని తీర్మానించిన కౌన్సిలు వారి తీర్మానము నెం.316, తేది. 7-1-86 ననుసరించి దానిపై ప్రభుత్వము వారు తమ అంగీకారము తెలియచేస్తూ ఇచ్చిన G.O.Ms.No.265 MA, తేది. 19-5-89 ఉత్తర్వుల ప్రకారముగా సదరు పాయకాపురం, కుందా వారి కండ్రికలలో మిగిలిన పార్టులను కూడా మున్సిపల్ లిమిట్స్‌లో చేర్చుట జరిగినదనియూ,

నగరములో జనాభా నానాటికి పెరుగుచున్నందున కొన్ని రోడ్డులు చాలా ఇరుకుగా (కన్జెస్టెడ్) వుండటం వలన ట్రాఫిక్ మరియూ ఇతర విషయములలో చాలా ఆటంకములు ఎదురౌచున్నందున మరియు నదీతీరముల వెంబడి కాల్వగట్లపై గ్రీనరీ అభివృద్ధి పరచుటకు అచ్చట నివాసము ఏర్పరచుకొన్న వారిని తొలగించి వేరొకచోట పునరావాసము కల్పించవలసియున్నందున, మున్సిపల్ పరిది విస్తరించవలసిన అవసరము ఎంతైనా కలదు. గత 17 సంవత్సరముల కాలములో మున్సిపల్ పరిదిని పెంచకపోవటము వలన, నగరమునకు ఆనుకొనియున్న గ్రామములు ప్రణాళికకు విరుద్ధంగా అభివృద్ధి చెందుచున్నవి. అభివృద్ధి సక్రమముగా జరుగుటకు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు అమలు చేయు పదకములు మౌలికముగా (comprehensively) అభివృద్ధిపరచుటకు, సరిహద్దు గ్రామముల విలీనము చేయవలసియున్నది. తద్వారా నగరమును మెగా సిటీగా మార్పు చేయుటకు అవకాశము కల్గి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల నుండి మెగా సిటీ గ్రాంట్లు మరియు ఇతర సహాయము పొందుటకు అవకాశము ఉండుటచే నగర పరిసర ప్రాంతములను సమగ్రముగా పరిశీలించి, నగరమునకు ఆనుకొనియున్న పెనమలూరు మండలములోని నాల్గు గ్రామములు అనగా కానూరు, యనమలకుదురు, తాడిగడప, పోరంకి మరియు విజయవాడ రూరల్ మండలమునకు చెందిన గ్రామములు అనగా నిడమానూరు, దొనెటికూర్, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు, పాతపాడు, పిర్యాది నైనవరం, అంబాపురం, జక్కంపూడి, గొల్లపూడి మరియు నున్నలో కొంత భాగము, మొత్తము కలిపి సుమారు 98.03 చ.కి.మీ.విస్తీర్ణము విలీనము చేయుటకు సమర్పించిన ప్రతిపాదనలు చదవడమైనది.

కావున నగరము పరిసర గ్రామములను, ఏరియాలను మున్సిపల్ (లిమిట్స్) పరిధిలోకి తీసుకొని వచ్చుటకు తగు ఉత్తర్వులు కొరకు ప్రభుత్వము వారిని కోరవలసియున్నందున, సదరు విషయములో తగు నిర్ణయము కోరుచూ కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు నోటు చదవవడమైనది.
(Rc.G2-13856/81)

**(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.288, తేది: 7-10-2006నందు వాయిదా వేయడమైనది)**

**6/359-** కౌన్సిల్ వారి తీర్మానము నెం.**285**, తేది: **06-10-2006**ను చదవడమైనది.

ది.**6-10-2006**న కౌన్సిల్ వారి ముందుంచిన చర్చనీయాంశములో జవహర్ ఆటోనగర్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తము అనగా రోడ్లు, డ్రైన్లు మరియు నీటి సరఫరా ఏర్పాటు చేయుటకు IALA (ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ) వారిచే అంచనాలు తయారు చేయబడి గ్రాంటు కూడా మంజూరు

కాబడినది. అందుపై వారు నీటి ఛార్జీలు చెల్లింపు పద్ధతిపై నీటి సరఫరా బల్క్ సప్లయి కొరకు కార్పొరేషన్ వారిని కోరుట జరిగినది. నీటి సరఫరా నిమిత్తము IALA వారిచే తయారు చేయబడిన అంచనాలు పరిశీలించగా వివిధ పరిమాణములు గల ఆరు ELSRs (4,330 K.L., కెపాసిటీ), **3** సంప్‌ల నిర్మాణము మరియు పైప్ లైన్లు ఏర్పాటు చేయుటకు రూ.**597.43** లక్షల అంచనాలు తయారు చేయుట జరిగినది. సదరు అంచనాలను పరిశీలించి వారు ప్రతిపాదించిన ELSRs మరియు సంప్‌లు లేకుండా ఆటోనగర్‌ను మూడు జోన్లుగా విభజించి కేవలం పైపు లైన్లు ఏర్పాటుచేసి జె.డి. నగర్ పి.అండ్.టి. కాలనీ మరియు శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీలలో గల వి.యం.సి. ELSRs నుండి నేరుగా కమర్షియల్ మీటరు రేట్ పద్ధతిపై మంచినీటి సరఫరా బల్క్‌గా చేయుటకు అంచనాలు రూ.**355** లక్షలు తయారు చేయుట జరిగినది. అందుపై రూ.**242** లక్షలు సేవింగ్స్ వచ్చినది. సదరు సేవింగ్స్ మొత్తముతో ఆటోనగర్ అప్రోచ్ రోడ్లు అయిన పంట కాలువ రోడ్డు మరియు మహానాడు రోడ్డులను అభివృద్ధి చేపట్టుటకు విజయవాడ నగరపాలక సంస్థ అంచనాలు తయారుచేసి కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ శాఖ వారితో సంప్రదింపులు జరుగుచున్నవి. కాన సదరు విషయము కౌన్సిల్ వారికి తెలియచేయు నిమిత్తము ఉంచుచూ, పై తెల్పిన రోడ్డులను IALA వారి సేవింగ్స్ మొత్తముతో అభివృద్ధి చేపట్టుటకు మరియు కమర్షియల్ మీటరు రేటు పద్ధతిపై బల్క్ నీటి సరఫరా చేయుటకు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

పైన తెలిపిన ఆఫీసు వారి సూచనకు కౌన్సిల్ తీర్మానము నెం.**285**, తేది: **06-10-2006**లో సంప్రదింపుల అనంతరము పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందు వుంచవలసినదిగా తీర్మానించడమైనది.

అందుపై ఈ క్రింది వివరములు గౌరవ కౌన్సిల్ వారి ముందుంచడమైనది :

పై విషయముపై కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ శాఖ వారిచే సంప్రదింపులు జరుపడమైనది. జవహర్ ఆటోనగర్‌కు నీటి సరఫరా నిమిత్తము **6** ELSRs (4,330 K.L., కెపాసిటీ), **3** సంప్‌ల నిర్మాణము మరియు పైప్ లైన్లు ఏర్పాటు చేయుటకు రూ.**597.43** లక్షల అంచనాలు తయారు చేయుట జరిగినది మరియు కమర్షియల్ మీటరు రేటు పద్ధతిపై బల్క్ నీటి సరఫరా చేయవలసినదిగా కార్పొరేషన్ వారిని కోరియున్నారు. అందుపై IALA వారిచే ELSRs గాని సంప్‌లు గాని నిర్మించకుండా కమర్షియల్ మీటరు రేటు పద్ధతిపై బల్క్ నీటి సరఫరా చేసిన యెడల రూ.**242** లక్షలు సేవింగ్స్ వచ్చినది. ఆ మొత్తముతో ఆటోనగర్ అప్రోచ్ రోడ్లు అయిన పంట కాలువ రోడ్డు మరియు మహానాడు రోడ్డులను అభివృద్ధి చేపట్టుటకు ప్రతిపాదించబడినది. ఈ విధముగా చేయుట వలన బల్క్ నీటి సరఫరా ద్వారా నగరపాలక సంస్థకు వచ్చు ఆదాయమే కాకుండా అప్రోచ్ రోడ్ల అభివృద్ధి కూడా జరుగును.

కావున IALA వారు కోరిన విధముగా వారి ద్వారానే పైపు లైన్లు ఏర్పాటు చేసి జె.డి.నగర్ పి.అండ్ టి. కాలనీ మరియు శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీలలో గల వి.యం.సి. ELSRs నుండి విస్తరించబడిన పైపు లైన్లకు కలిపి నేరుగా కమర్షియల్ మీటరు రేటు పద్ధతిపై బల్క్ నీటి సరఫరా చేయుటకు, అందువలన IALA వారి గ్రాంటులో వచ్చిన సేవింగ్స్ మొత్తము రూ.**242** లక్షలతో ఆటోనగర్ అప్రోచ్ రోడ్లు అయిన పంట కాలువ రోడ్డు మరియు మహానాడు రోడ్డులను అభివృద్ధి చేయుటకు చర్యలు చేపట్టవలసినదిగా IALA వారిని కోరుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
**(ఇ.ఇ.-3/43686/2006).**

**7/360-** విజయవాడ నగరపాలక సంస్థ నందు గత సంవత్సరము నుండి ఏ హాట్‌మిక్స్ కాంట్రాక్టరు టెండర్లలో పాల్గొనక పోవుట వలన, తారు రోడ్లు పనులు ఆగిపోయినవి. సర్కిల్-**1** పరిధిలో **50.07** లక్షల విలువ గల **6** పనులు, సర్కిల్-**2** పరిధిలో **175.92** లక్షల విలువ గల **25** పనులు, సర్కిల్-**3** పరిధిలో **75.76** లక్షల విలువ గల **13** పనులు ఆగిపోయినవి. బిట్యుమన్ రేటు తరచుగా పెరిగిపోవుచుండుట వలన హాట్‌మిక్స్ కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనుట లేదు. రహదారులు మరియు భవనముల శాఖ వారు యిచ్చిన జి.ఓ.**141**ను కార్పొరేషన్ పనులకు వర్తింపచేయుటకు వీలుకాదు. కాని కార్పొరేషన్‌లకు కూడా వర్తింపచేయవలసినదిగా హాట్‌మిక్స్ కాంట్రాక్టర్లు కోరిన మీదట ప్రభుత్వమునకు అనుమతి కొరకు ENC/PH/HYD వారు లేఖ వ్రాసినారు. కార్పొరేషన్‌లో బి.టి. రోడ్లను హాట్‌మిక్స్ పద్ధతిన వేయుటకు టెండర్లు ఎన్నిసార్లు పిలిచిననూ

పాల్గొనుట జరుగలేదు. కావున రోడ్లు బాగుగా పాడైపోయినందువలన, మొదట W.B.M. రోడ్లుగా వేయుట జరుగుచున్నది. ఆ రోడ్లను కోల్డ్‌మిక్స్ పద్దతి ద్వారా తారు రోడ్లు వేయుటకు, దానికి కావలసిన బిట్యుమన్ డిపార్టుమెంట్ ద్వారా కొని, కాంట్రాక్టర్లకు యిచ్చుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరటమైనది. (ఆర్.సి-ఇ.11/848/06).

8/361- JNNURM గైడ్‌లైన్స్‌ను అనుసరించి 2006-07 సంవత్సరములో ఇప్పటి వరకు తయారు చేసిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టులు స్టేట్ లెవల్ స్టీరింగ్ కమిటీకి SLNA, హైదరబాద్ వారి ద్వారా సమర్పించడమైనది. 2వ మరియు 3వ స్టేట్ లెవల్ స్టీరింగ్ కమిటీలో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టులను ఆమోదించి సెంట్రల్ శాంక్షనింగ్ మరియు మానిటరింగ్ కమిటీ (CSMC)కి సమర్పించడమైనది. జత చేసిన స్టేట్‌మెంట్‌లోని డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టులకు కేంద్ర ప్రభుత్వం వారు ఆమోదించుట జరిగినది.

JNNURM పథకం క్రింద 2006-07 సంవత్సరములో ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం వారు ఆమోదించిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టుల వివరములు సమాచారము కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (ఆర్.సి.నెం.10196/JNNURM/2006)

9/362- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజాశక్తి నగర్, రత్నమాంబ వీధి నివాసియైన శ్రీ ఎ.కార్తీక్, తండ్రి దేవేంద్రనాథ్ గారు తనకు సదరు ఏరియా డోరు నెం.32-2/1-1/2బి నందు 260 చ.గ.ల స్థలము కలదనియూ, సదరు స్థలము తనకు తన పూర్వీకుల నుండి సంక్రమించినదనియూ, ఇటీవల కాలములో నగరపాలక సంస్థ అధికారులు వచ్చి సదరు పై స్థలములో కొంత భాగము సర్వే రికార్డుల ప్రకారముగా నగరపాలక సంస్థకు చెందినదని తెలియపరచినారనియూ, సదరు స్థలము వేరే వారికి ఎవ్వరికిని ఉపయోగకరముగా లేనందున దానిని మార్కెట్ రేటు ప్రకారముగా తనకు కేటాయించవలసినదిగా తన ఆర్జీలో కోరియున్నారు.

అందుపై చర్చనీయ స్థలమును తనిఖీ చేయగా అర్జీదారుని స్థలమునకు పడమర వైపున గల ఎన్.టి.ఎస్.నెం.444(P), వార్డు నెం.11, బ్లాకు నెం.7 నందు 65.20 చ.గ.ల స్థలము మరియు దాని ప్రక్కన గల ఎన్.టి.ఎస్.నెం. 493 నందు గల 36.00 చ.గ.ల స్థలము వెరసి మొత్తము 101.20 చ.గ.ల స్థలము సర్వే రికార్డులలో మునిసిపల్ రోడ్డుగా నమోదై యున్నదనియూ మరియు సదరు స్థలము ఒక క్రమ పద్దతిలో లేకుండా ఇరెగ్యులర్ షేప్‌లో వుండి ఎవ్వరికి ఉపయోగపడే స్థితిలో లేదు. మరియు సదరు స్థలము మాస్టరు ప్లాను ప్రకారము రెసిడెన్షియల్ యూసేజ్‌గా నమోదై యున్నందున, సదరు స్థలము ప్రక్కనే నివాసము గల శ్రీ ఎ.కార్తీక్ గారు తనకు సదరు స్థలమును మార్కెట్ రేటు ప్రకారము కేటాయించవలసినదిగా కోరియున్నారు.

కావున జిల్లా కలెక్టరు గారు నిర్ణయించు రేటు ప్రకారము మరియు ప్రభుత్వ అనుమతికి లోబడి అర్జీదారునికి స్థలము కేటాయించు విషయములో తగు నిర్ణయము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి2-1242/2006)

10/363- విజయవాడ నగరపాలక సంస్థలో మహాత్మాగాంధీ రోడ్డు, కారల్‌మార్క్స్ రోడ్డు, సాంబమూర్తి రోడ్డు, రాజేంద్ర ప్రసాద్ రోడ్డు, కొత్తపేట రోడ్డు మొదలగు ముఖ్యమైన ఏరియాలలో పారిశుద్య నిర్వహణకుగాను మొత్తము 24 గ్రూపుల వారు రాత్రి పూట పారిశుద్ధ్య పనులు నిర్వహించుచున్నారు. ఇందులకుగాను ఒక నెలకు రూ.3,19,628-00లు, ఒక సంవత్సరమునకు రూ.38,35,560-00లు చెల్లించబడుచున్నది. అయినప్పటికీ వివిధ ప్రదేశములలో పారిశుద్ధ్య పరిస్థితులు సంతృప్తికరముగా లేనందున, మెరుగైన పారిశుద్ధ్య పనుల నిమిత్తము ప్రజారోగ్య పరిస్థితులు మెరుగుపరచుటకుగాను ఏదేని సంస్థల వారికి సదరు పనులను అప్పగించుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కొరకు వుంచబడిన ఆఫీసు వారి సూచన చదవడమైనది (ఆర్.సి.ఎఫ్.15-22733/2006)

11/364- శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ డివిజన్ కార్పోరేటర్‌గారు ది.31-07-2006వ తేదీతో గల ప్రతిపాదనలో వి.యమ్.ఆర్.ఆర్. యం.సి.యు.పి. స్కూలును అన్ని వసతులు వున్నరీత్యా, గరల్స్ హై స్కూలుగా మార్పుచేసి అప్‌గ్రేడ్ చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించియున్నారు. అందుపై కౌన్సిల్ వారు, వారి రిజల్యూషన్ నెం.191, తేది.31-07-2006న ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. అందుపై విద్యా శాఖ వారు స్వయముగా పరిశీలించిన మీదట బిల్డింగు వసతులు అయిన శానిటరీ కండీషన్, ఇతర భౌతిక వనరులు, అనగా తరగతి గదులు, తగినంత మంది విద్యార్థులతో హై స్కూలుగా మార్చుటకు తగినన్ని వనరులు వున్నందున, కౌన్సిలు వారికి అప్‌గ్రేడ్ చేయుటకు, తెలియపరచుచూ, కౌన్సిలు వారి ఆమోదము కొరకు ఉంచటమైనది. మరియు ప్రస్తుత విద్యా సంవత్సరములో సగభాగము గడిచి యున్నందున, రానున్న విద్యా సంవత్సరములో అనగా 2007-2008 విద్యా సంవత్సరములో తదుపరి చర్యలు తీసుకొనుటకు ఆమోదము కొరకు సమర్పించటమైనది. (ఆర్.సి.కె2-46911/2006)

12/365- శ్రీ బోయి సత్యబాబు, 37వ డివిజను కార్పోరేటరు గారు ది.25-08-2006న తన ప్రతిపాదనలో కొండ ప్రాంతమునకు చెందిన ప్రజలకు ఆరోగ్య రక్షణ కొరకు ప్రతి కొండ ప్రాంతములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు. దాన్పై కౌన్సిల్ తీర్మానం నెం.265, ది.30-8-2006లో ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించియున్నారు.

ప్రతి కొండ ప్రాంతము నందు హెల్త్ సెంటరు నిర్మాణము చేయుటకు గవర్నమెంటు వారి పర్మిషన్, ఫండ్సు మరియు స్థలము కావలసి వున్నది. ప్రతి కొండ ప్రాంతమునందు ఆర్.సి.హెచ్.సెంటరు గాని లేక ఆయుర్వేదిక్ హాస్పటల్ గాని అందుబాటులో వుండే విధముగా తగు చర్యలు తీసుకొంటున్నామని కౌన్సిల్ వారికి తెలియజేయటమైనది.
(ఆర్.సి.ఎఫ్1-54816/2006)

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:-

13/366- నగరపాలక సంస్థ రెవిన్యూ విభాగపు పని విధానాన్ని మెరుగు పరిచేందుకు, పారదర్శకతను పెంపొందించేందుకు ప్రక్షాళన దిశగా కమీషనరు గారు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:-

14/367- నగరపాలక సంస్థలో డ్వాక్రా మరియు సి.యం.ఈ.వై. గ్రూపుల వారు నగర పారిశుధ్యానికి ప్రధాన భూమిక పోషించుచున్నారు. వారి సేవల ఫలితముగా నగర పరిశుభ్రత జరుగుతున్నది. కాని వారికి ఇచ్చే వేతనము విషయంలో సరియైన న్యాయం జరగనందున వారి సేవలు గుర్తించి వారిలో ఇంకా ఎక్కువ సామర్థ్యం పెంపొందించుటకు తగిన వేతనాన్ని ఇచ్చి గుర్తించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

15/368- విజయవాడ కృష్ణలంక పండిట్ నెహ్రూ బస్టేషన్ నుంచి, అంటే 24, 23, 22, 16, 15, 14 డివిజన్‌ల డ్రైయినేజి నీరు కృష్ణనదిలోని చిన్న చిన్న గుంటలలో నెలలు తరబడి మురుగునీరు ప్రవాహములేక నిలబడిపోవడం వలన ఆ మురుగునీరులో దోమలు మరియు తీవ్ర దుర్గంధం వచ్చి పైన తెలిపిన ప్రాంతాలలోని ప్రజలు మలేరియా, టైఫాయిడ్, గున్యా వ్యాధులతో భాదపడుచున్నారు. సదరు వ్యాధులకు గౌరవ కార్పోరేటర్లు కూడా భాధితులు అయి ఉన్నారు. కాన మురుగు నీరు నిల్వ ఉండకుండ, కృష్ణా బ్యారేజి దగ్గర నుంచి 365 రోజులు నీటిని

వదిలినట్లయితే ప్రవాహంలో మురుగునీరు కొట్టుకుపోతుంది. భూగర్భ జలాలు కూడ సమృద్ధిగా లభ్యమవుతాయి, కాబట్టి పై ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి అఫ్రీన్ సుల్తానా, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

16/369- 20వ డివిజన్ నందు గల బంకా వెంకటేశ్వరరావు రోడ్డుకి గతుకులు ఏర్పడి పూర్తిగా పాడైపోయి, వాహనముల రాకపోకలకు తీవ్ర అసౌకర్యముగా ఉన్నది. కావున వెంటనే బి.టి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతం రెడ్డి,44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

17/370- విజయవాడ నడిబొడ్డున ఉన్న ఒక్కగానొక్క ఖాళీ స్థలం "స్వరాజ్య మైదానం". ఈ మైదానాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి, పార్కుగా డెవలప్ చేయాలనే విధానాన్ని విడనాడాలని, ఫంక్షన్స్ నిర్వహించుకొనుటకు, రాజకీయ పార్టీల సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు ఉన్న ఈ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడాన్ని వ్యతిరేకించాలని, సదరు స్థలాన్ని కార్పోరేషన్ నిర్వాహణా బాధ్యతలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

18/371-బందరు రోడ్డు (మహాత్మాగాంధీ రోడ్డు)లో స్వరాజ్య మైదానాన్ని ఆక్రమణలకు గురికాకుండా యధాతథ స్థితిలో ఉంచాలని, ఎటువంటి ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేయరాదని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతం రెడ్డి,44వ వార్డు మెంబరు, శ్రీ దాసరి దాస్ ప్రకాష్,16వ వార్డు మెంబరు, శ్రీ బొడ్డు అప్పలనాయుడు,15వ వార్డు మెంబరు గార్ల ప్రతిపాదన:-

19/372-కృష్ణానది కరకట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న వారిని ఎట్టి పరిస్థితిలోను ఖాళీ చేయించరాదని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

20/373- రాష్ట్ర ప్రభుత్వం దోమల నివారణకు 'ఫాగింగ్' కార్యక్రమం చేపట్టమని చెబుతున్నప్పటికీ మన నగరంలో ఆ దిశలో ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. నగరంలో దోమల వ్యాప్తి అధికమై విష జ్వరాలు ప్రబలుతున్నాయి. కావున దోమల నివారణకు చేపట్టే చర్యలతోపాటు 'ఫాగింగ్' ప్రోగ్రామ్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

21/374-ప్రజాభీష్టాన్ని పరిగణనలోకి తీసుకొని కృష్ణానది కరకట్ట వాసుల్ని తొలగించేందుకు తీసుకొంటున్న చర్యల్ని నిలుపుదల చేసి 'రిటైనింగ్ వాల్' నిర్మించేందుకు లేదా "మరోకట్ట" (బండ్) నిర్మించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

22/375-ఐరిష్ తీయలేదనే పేరిట తెల్ల కార్డుదారులకు రేషన్ నిలుపుదల చేసిన నేపథ్యంలో తక్షణం బి.పి.ఎల్. కేంద్రాలు తెరచి తెల్ల కార్డు దారులైన పేదలకు రేషన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకొనేందుకు జిల్లా యంత్రాంగాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

23/376-గ్యాస్ వినియోగదార్లకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా "గ్యాస్ బుకింగ్" చేసుకొనే అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగానూ, సక్రమంగా గ్యాస్ సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాల్సిందిగానూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

24/377- 14, 15 డివిజన్ల సరిహద్దులో ఉన్న బాలాజీ నగర్, పార్కు స్థలంలో కొంత భాగంలో గ్రంధాలయాన్ని నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

25/378- బిల్డింగ్ ప్లానుకు దరఖాస్తు చేసుకునే సందర్భంలోనే మంచినీరు, భూగర్భ డ్రైనేజి కనెక్షన్లకు డొనేషన్‌ను ముందస్తుగా వసూలు చేయాలని అధికారులు ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

26/379- స్వరాజ్య మైదాన్ (పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్స్) చుట్టూ ప్రహరీ గోడ నిర్మించే ప్రతిపాదనలను ఉపసంహరించు కోవలసినదిగాను, అందుకు పిలిచిన " స్విస్ ఛాలెంజ్ " పద్ధతిన ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ (తేది:26-09-2006) రద్దు పర్చవలసిందిగాను, మైదానాన్ని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావలసిందిగాను ప్రతిపాదించడమైనది.

27/380- నగరపాలక సంస్థలోని రెవిన్యూ వార్డులను 72 నుండి 36కు కుదించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా గతంలో వలెనే 72 బిల్ కలెక్టర్ల కార్యాలయాలను కొనసాగించవలసిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

28/381- కృష్ణలంకలో గల కరకట్ట ప్రాంతములో నివశించు ప్రజలు (వారికి) గత 30 సంవత్సరాలుగా అక్కడే నివశించటం జరుగుతుంది. వారికి మన కార్పోరేషన్ వారు ఒ.డి.ఏ., రోడ్లుని ఏర్పాటు చేయటం మరియు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు వారికి కరంట్ లైన్సు ఇవ్వడం, వారికి ఇంటి పన్ను వేయడం, వారికి మంచి సదుపాయములు కలుగచేసియున్నారు. వాళ్ళని ఇప్పుడు వేరొక చోటికి మార్చే బదులు, వాళ్ళ నివాసానికి ఇబ్బంది కలుగకుండా "రిటైనింగ్ వాల్" ఏర్పాటు చేయటం మంచిది. ఎందుకంటే వాళ్ళు గత 30 సంవత్సరాలుగా వాళ్ళ పిల్లలు చదువు మరియు సిటీకి దగ్గరగా ఉండటం వల్ల వృతి రీత్యా కూడా దగ్గరగా ఉండటం వలన వాళ్ళని వేరొక చోటికి మార్చకుండా, ఉన్న చోటే ఉంచి వారికి "రిటైనింగ్ వాల్" ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

29/382-నగరములో వున్న కొండ ప్రాంతములో మురుగు కాలువలు సైడు డ్రైయిన్స్ దెబ్బతిని పాడైపోయినవి. వెంటనే మరమ్మత్తులు చేయించుటకు 2007 జనవరి మాసం నాటికి పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించటమైనది.

30/383-విజయవాడ నగరములో కొండ ప్రాంతాలు వున్న వివిధ డివిజన్‌లలో ఉన్న రిటైనింగ్ వాల్స్ ప్రతి సంవత్సరం విస్తారంగా పడుచున్న వర్షాలకు మెతకబారి కూలిపోవుచూ పలు ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుచున్నది. ఇటీవల కాలములో వివిధ కొండ ప్రాంతములలో రిటైనింగ్ వాల్స్ పడిపోయినవి. అందువలన ఆయా ప్రాంతముల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున కొండ ప్రాంతములో వున్న డివిజన్లలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణంనకు మరియు రిపేర్లునకు తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

31/384-విజయవాడ నగరములో వివిధ డివిజన్లలో అవసరమైన ప్రాంతాలలో కొత్త విధ్యుత్తు స్థంబాలు ఏర్పాటు చేసి ట్యూబ్ లైట్లు వేయాలని కోరుతూ అక్టోబర్ 2005 నుండి ఇప్పటి వరకు జరిగిన కౌన్సిల్ సమావేశాలలో గాని, లైటింగ్, పార్కుల అభివృద్ధి కమిటీ సమావేశాలలో ఆమోదించిన తీర్మానాలను వెంటనే అమలు జరుపుటకు తగిన చర్యలు చేపట్టవలసిందిగా ప్రతిపాదించటమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

32/385-నగరములో ఓపెన్ డెఫికేషన్ మరియు యూరినేషన్ కంట్రోలు చేయుటకు, ప్రజల నుండి పెనాల్టీలు వసూలు చేసుకొనుటకు ప్రైవేటు కాంట్రాక్టర్లకు అవకాశం కల్పిస్తూ జారీ చేసిన షార్ట్ టెండరు నోటీసు (Rc.F2-58565/2006, Dt.28-10-2006)ను రద్దు పర్చవలసినదిగాను, టెండరు ప్రక్రియను రద్దు పర్చవలసినదిగాను ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

33/386- 19వ డివిజన్ ఎ.ఎస్.రామారావు రోడ్డు క్రాస్ రోడ్డు నుండి ఏలూరు రోడ్డు క్రాస్ రోడ్డు వరకు సైడు డ్రైయిన్లు పూర్తిగా పాడైనవి. అలాగే కాళేశ్వరరావు రోడ్డు నుండి డోర్నకల్ రోడ్డు వరకు కూడా సైడు డ్రైయిన్లు పాడైనవి. మురుగు నీరు సక్రమంగా పారుదల కాకపోవడం వలన మురుగునీరు రోడ్లపై ప్రవహించి స్థానిక ప్రజలు అనేక అంటు వ్యాధులకు గురి అవుచున్నారు. కావున వెంటనే సైడు డ్రైయిన్లు నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/387- 19వ డివిజన్ నిమ్మతోట సెంటర్ ఇజ్జాడ అప్పలనాయుడు వీధి, 1వ క్రాస్ రోడ్డు నుండి 2వ క్రాస్ రోడ్డునకు మద్యనున్న క్రాస్ రిటైనింగ్ వాల్ వర్షాలకు మెతకబారి పడిపోయినది. దాని వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచూ భయాందోళనలకు గురి అవుచున్నారు. కావున వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

35/388- 19వ డివిజన్ బారిష్టరు వారి వీధి పూర్తిగా పాడై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

36/389- 19వ డివిజన్ విశాలాంధ్ర రోడ్డు, డోరు నెం.33-22-19 నుండి 33-22-26 డోరు నెంబరు వరకు సైడు డ్రైయిన్లు లేకపోవడం వలన మురుగు నీరు రోడ్డుపై ప్రవహించి స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యంనకు, అంటు వ్యాధులకు గురి అవుచున్నారు. కావున వెంటనే సైడు డ్రైయిన్లు నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

37/390- 19వ డివిజన్లో వివిధ వీధులలో రోడ్లు డ్రైనేజీ మరియు వాటర్ కనెక్షన్లు ఇచ్చుటకు త్రవ్వినారు. వాటిని రిపేర్లు చేయకపోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే రోడ్లు ప్యాచ్ వర్కు, రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ వెంకట సత్యన్నారాయణ,1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

38/391- ఈ నెల 12వ తారీఖున 1వ డివిజన్లోని "బుడమేరు బ్రిడ్జి" పడిపోవుట వలన అనేక మంది వాహనదారులే కాకుండా అంధ, చెవిటి, మూగ, వికలాంగ విద్యార్థినీ, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి అవుచున్న దృష్ట్యా తక్షణం యుద్ద ప్రాతిపదికన ఈ ప్రాంతములో గతంలో ఆఫీసు వారు తెలిపిన విధంగా "ఫ్లైఓవర్" నిర్మాణమునకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

39/392- కంకిపాడు నియోజక వర్గములోని 1,2,3,4 డివిజన్లతో పాటు నగరములో ఇంకా మొదలు పెట్టని ప్రాంతలకు JNNURM నిధులతో తల పెట్టదలచిన అండర్ గ్రౌండ్ డ్రైయినేజి (U.G.D) స్కీమ్ అమలుకు తక్షణం చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

40/393- 36వ డివిజన్‌లో ఉన్న యునాని హాస్పిటల్ మరియు మలేరియా క్లినిక్‌లు రేకులు షెడ్డులో ఉన్నవి. ఆ రేకుల షెడ్డు బాగా పాడైపోయి రేకులు పగిలి వర్షా కాలములో వర్షపు నీరు లోపలకి పడి హాస్పటల్‌లో ఉన్న మందులు ఇతర సామాగ్రి చెడిపోవుచున్నవి. హాస్పటల్‌కి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున రేకుల షెడ్డు తొలగించి బిల్డింగ్ నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

41/394- 36వ డివిజన్ నందు ఎక్కువ భాగం (స్లమ్) మురికివాడల ప్రాంతంగా ఉండి SC,ST,BC కులాలకి చెందిన ప్రజలు నివశిస్తున్నారు. ఫ్రైజర్ పేటలో ఉన్న కీ.శే. మోటూరు హనుమంతరావు నగరపాలక సంస్థ పాఠశాలను హై స్కూలుగా అప్ గ్రేడు చేస్తూ కౌన్సిల్ తీర్మానం నెం.16/19, తేది.29-05-2006న ఆమోదించినారు. స్కూలులో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి తరగతి గదులు సరిపోవడం లేదు మరియు అప్ గ్రేడ్ చేసినందున అక్కడ ఉన్న రేకుల షెడ్డు తొలగించి తరగతి గదుల సంఖ్య పెంచుతూ పక్కా బిల్డింగ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతం రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

42/395- నగరంలో శానిటరీ జోన్స్‌గా విభజించి ప్రజలపై భారం వేసేందుకు గాను, (ఫైన్ వేసేందుకు) టెండర్లు పిలవడం జరిగినది. సదరు టెండర్లను నిలుపుదల చేయాలని కోరుతూ ప్రతిపాదన చేయడమైనది.

43/396- విజయవాడ నగరములో ఇళ్ళ ప్లానులు మంజూరు చేయు సమయంలోనే డ్రైనేజి, వాటర్ డిపాజిట్లు కట్టాలని నిర్భంధంగా వసూలు చేయటాన్ని వ్యతిరేకించుచూ, నిబంధనలను సరిగా పాటించి నిర్భంధంగా డిపాజిట్లు వసూలు చేయరాదని ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

44/397- రజతోత్సవాల సందర్భముగా మంచినీటి కుళాయిలకు ఇచ్చిన రాయితీల వల్ల కుళాయి కనక్షన్లు పెరిగినవి. ప్రస్తుతం రాయితీలు ఆపివేసినారు. ఈ రాయితీల వల్ల ప్రజలకు చాలా ఉపయోగం. కనుక ఈ రాయితీలను ది.31.12.2006 వరకు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

45/398- "ఓగ్నీ" తుఫాను వలన నగరములో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన రోడ్లు అన్నియూ వర్షపు నీటితో అతుకులు, గతుకులమయంగా తయారైయింది. రహదారులకు భారీ మరమత్తులు చేయవలసిన అవసరమున్నది. వర్షపు నీరు నిలబడిపోయి పారిశుధ్య సమస్యకు మూల కారణమవుతుంది. అందువలన వర్షపు నీరు బయటకు పోవడానికి తగు చర్యలు చేపట్టవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

46/399- ఇటీవలన కురిసిన భారీ వర్షాల వలన ధ్వంసమైన రోడ్లను యుద్ధప్రాతికపై రిపేర్లు చేయవలసిందిగా కోరుచున్నాను.

47/400- నగరములో బార్ అండ్ రెస్టారెంట్లు మరియు వైను షాపులకు నో-అబ్జక్షన్ సర్టిఫికెట్లు మరియు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సులు జారీ చేయు విషయములో ప్రజా సంక్షేమాన్ని మరియు ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని తగు చర్యలు గైకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

48/401- నగరములో ప్రజల ఆరోగ్యానికి భంగకరంగా మరియు కాలుష్యానికి కారణభూతమైన ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించవలసిందిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

49/402- నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశములలో చేసిన తీర్మానాలలో అమలుకాని తీర్మానాలను వెంటనే అమలు జరిగేలా తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోరుచున్నాను.

50/403- నగరపాలక సంస్థ రాజీవ్ గాంధీ పార్కు ఎదురుగా గల స్థలములో నిర్మిస్తున్న స్వాతంత్ర్య సమరయోధుల స్వర్ణోత్సవ స్థూపం త్వరితగతిన పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

51/404- నగరపాలక సంస్థ ఈత కొలనుల, జిమ్ముల మెయిన్‌టనెన్స్ సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

52/405- రాష్ట్ర వ్యాపితంగా మున్సిపల్ కార్పోరేషన్స్‌లోను, మున్సిపాలటీలున్న పట్టణాలలో ఆస్తి పన్ను పెంపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్లు G.O.Ms.No.511, G.O.Ms.No.512, తేది.29-09-2006లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని, విజయవాడ నగర ప్రజలపై ఆ జీవోలు అమలు జరుపకుండా తక్షణం ఆ జీవోలు ఉపసంహరించాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

53/406- విజయవాడ నగరంలో ఇంటి ప్లాన్ల మంజూరు సమయములో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఛార్జీలు కూడా వసూలు చేస్తున్నారు. ఈ ఛార్జీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజి లేని ఏరియాలలో వసూలు చేయుటను నిలుపుదల చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసీ,45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

54/407- ప్రమాదకరమైన ప్లాస్టిక్ వివిధ రూపాల్లో కాలుష్యానికి కారణమై పర్యావరణాన్ని దెబ్బతీస్తుంది. ఈ పరిస్థితుల్లో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సి.పి.సి.బి.) ప్లాస్టిక్‌ను బి.టి.రోడ్ల నిర్మాణంలో ఉపయోగించాలని రాష్ట్రాలకు సూచించింది. ఈ విధానం వలన రోడ్ల మన్నిక శాతం పెరగడమే కాకుండ చిన్న వర్షాలకే బి.టి.రోడ్లు కంకర తేలే పరిస్థితి ఉండదని, తరుచూ రోడ్లు వేసే బాధ తప్పుతుందని ఈ రోడ్ల నిర్మాణం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని ఇప్పటికే దేశంలోని తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి, మహారాష్ట్రలలోని ముఖ్యమైన నగరాలలో ఈ నిర్మాణాలు అమలు చేస్తున్నారని, కావున మన నగరపాలక సంస్థ పరిధిలో కూడా ప్రయోగాత్మకంగా ఈ విధానం చేపట్టాలని అవసరమైతే పైన తెలిపిన రాష్ట్రాలకు కమిటీ వెళ్ళి ప్లాస్టిక్ రోడ్లను పరిశీలించవలసినదిగాను కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

55/408- నగరములోని ఇంటింటికి (డోరు టు డోరు) చెత్త సేకరణ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు నగరంలోని ప్రతి 150 నుంచి 200 ఇళ్ళకు ఒక రిక్షా చొప్పున పంపిణీ చేయాలని స్వచ్ఛంధ సంస్థల ద్వారా నిధులు సేకరించి ప్రతి కుటుంబానికి చెత్త సేకరణకు ప్లాస్టిక్ బకెట్, చెత్త సేకరణదారులకు దుస్తులు, చేతులకు తొడుగులు, బూట్లు, క్యాప్స్ సరఫరా చేయాలని కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ నూకల నాగేశ్వరరావు, 39వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

56/409- పోలీసు కంట్రోల్ రూము వద్ద గల విజయవాడ నగరపాలక సంస్థచే నిర్మించబడిన పార్క్ కాంపౌండ్ వాల్ మధ్యలో నిర్మించిన యూనిపోల్ వలన ఫ్లై-ఓవర్ మీద ప్రయాణించే ప్రయాణికులకు "యూనిపోల్" అధిక లైటింగ్ వలన ఇబ్బందికరముగా ఉండి ప్రమాదాలకు నిలయముగా మారినది. కావున తక్షణం యూనిపోల్‌ను తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

57/410- మన విజయవాడ నగరములో ఉన్న మెయిన్ డ్రైయిన్లలో వివిధ టెలిఫోన్ మరియు ఇతర సంస్థల కేబుల్స్ డ్రైయిన్ల మధ్యలో అడ్డంగా ఉండుట వలన డ్రైయిన్ల పారుదల నిలిచిపోయి ప్రొంగి రోడ్ల మీదకు వచ్చుట వలన నగరము అపరిశుభ్రముగా తయారగుతున్నది. కావున ఈ కేబుల్స్‌ను డ్రైయిన్లు మరియు కల్వర్టుల వద్ద వాటిని తొలగించుట కాని, లేక కల్వర్ట్‌ల లెవల్‌కు కేబుల్స్‌ను మార్పు చేయుటకు ఆయా కేబుల్ సంస్థల వారికి నోటీసులు జారీ చేసి, తగు చర్యలు తీసుకొని నగరమును పరిశుభ్రముగా ఉంచుటకు అధికారులు తగు ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

58/411- విజయవాడ నగరంలో ప్రస్తుతము వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛనులు వరుసుగా 3 నెలలు తీసుకొనని వారికి ఈ పింఛనులు రద్దు చేయుట జరుగుతున్నది. ఈ పింఛను దారుల కోరిక మేరకు మనము ఈ కాల పరిమితిని (వారి ఆరోగ్య, ఇతర కారణాలను దృష్టిలో ఉంచుకొని) 6 నెలలకు పెంచుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కోరాడ రామ్మోహనరావు, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

59/412- 24వ డివిజన్‌లో వివిధ ప్రాంతాలలో సామూహిక మరుగుదొడ్లు 4 ప్రాంతాలలో ఉన్నవి. రాత్రి వేళ మహిళలు కరెంట్ లేక పోవడం వలన తీవ్ర ఇబ్బందులకు భయాందోళనలకు గురి అవుచున్నారు. కావున వెంటనే ఒక్కొక్క మరుగు దొడ్డి ఉన్న ప్రాంతంలో ఒక్కొక్క కరెంట్ స్తంభం ఏర్పాటు చేసి ట్యూబు లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

60/413- 24వ డివిజన్ భ్రమరాంభపురంలో ఉన్న 6 అడ్డ సందు రోడ్లు చాలా పల్లంగా ఉండి వర్షా కాలం వర్షపు నీరు నిల్వ ఉండి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. సైడు డ్రైయిన్స్ కూడా రైజింగ్ చేసి పల్లంగా ఉన్న రోడ్లు కూడా రైజింగ్ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

61/414- 24వ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ హోల్‌సేల్ మార్కెట్ వద్ద ముఠా కూలీలు, అక్కడకి వచ్చే ప్రజలకి వాటర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. అలాగే రాజీవ్ కాలనీ వాసులకు కూడా మంచినీరు లేదు. కావున వెంటనే ఈ రెండు ప్రాంతాలలో మరియు బైరెడ్డి వారి వీధిలో, ఆనంద్ భవన్ రోడ్డులో ఒక్కొక్క బోరింగ్ పంపు చొప్పున మొత్తం 4 బోరింగ్ పంపులు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

62/415- JNNURM పథకంలో భాగంగా నిర్మించే 15 వేల పక్కా గృహాలను నగరములో ఇళ్ళు లేని పేదలకు కేటాయించవలసినదిగాను, అదనంగా మరొక 50 వేల ఇళ్ళ నిర్మాణానికి నిధులు విడుదల చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి మురపాల సత్యవతి, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

63/416- 58వ డివిజన్‌లో ప్రసూతి వైద్యశాలలో జనరేటర్ లేక రాత్రిపూట కరెంటు పోయినప్పుడు ఇబ్బంది అవుతున్నది. అట్లాగే ఆక్సిజన్ సిలెండర్ కూడా లేదు. ఈ రెండు పరికరాలు వైద్యశాలలో ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

64/417- 58వ డివిజన్ బుడమేరు కట్టపై గోతులుపడి ప్రజలు నడవటానికి ఇబ్బంది కరముగా ఉన్నది. కావున కట్టను మరమత్తులు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

65/418- బర్మా కాలనీలోని ఫెన్సింగ్ వేసిన కార్పోరేషన్ స్థలానికి కాంపౌండ్ వాల్ కట్టించాల్సిందిగా ప్రతిపాదిస్తున్నాను.

66/419- యన్.యస్.సి.బోస్ నగర్‌లోని సుబ్బయ్య కుంట నుండి పంపింగ్ స్టేషన్ వరకు గల డ్రైయిన్‌కు రివిట్‌మెంట్ చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ గోగుల రమణరావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

67/420- హనుమాన్‌పేట హోటల్ నారాయణ స్వామి లాడ్జికి పడమర వైపు వున్న కార్పోరేషన్ వారి స్థలము చాలా రోజుల నుంచి ఖాళీగా వుంది. మంచి వ్యాపార కూడలిలో వున్న ఈ స్థలం ఖాళీగా వుంచటం కార్పోరేషన్‌కు వచ్చు ఆదాయం షుమారు సంవత్సరమునకు రూ.2,50,000లు కోల్పోవుచున్నాము. కనుక ఆ స్థలములో కమర్షియల్ కాంప్లెక్సు నిర్మించి అద్దెలకు ఇవ్వవలయునని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

68/421- మన విజయవాడ నగరము నందు కేబుల్ ఆపరేటర్స్ నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఫీజులను నిబంధనల ప్రకారము వసూలు చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్–అఫిషియో మెంబర్లకు.

నకలు:–స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో–ఆప్టెడ్ మెంబర్లకు,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అదనపు కమీషనరు (రెవిన్యూ) మరియు అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) గారికి,
,, కమీషనరు గారికి ,
,, నోటీసు బోర్డునకు.

తీర్మానము నెం.393 తేది: 24-11-06

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-
36వ డివిజన్‌లో ఉన్న యునాని హాస్పిటల్ మరియు మలేరియా క్లినిక్‌లు రేకులు షెడ్డులో ఉన్నవి. ఆ రేకుల షెడ్డు బాగా పాడైపోయి రేకులు పగిలి వర్షా కాలములో వర్షపు నీరు లోపలకి పడి హాస్పటల్‌లో ఉన్న మందులు ఇతర సామాగ్రి చెడిపోవుచున్నవి. హాస్పటల్‌కి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున రేకుల షెడ్డు తొలగించి బిల్డింగ్ నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

తీర్మానము :- ప్రతిపాదన ఆమోదించడమైనది

తీర్మానము నెం.394 తేది: 24-11-06

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-
36వ డివిజన్ నందు ఎక్కువ భాగం (స్లమ్) మురికివాడల ప్రాంతంగా ఉండి SC,ST,BC కులాలకి చెందిన ప్రజలు నివశిస్తున్నారు. ప్రైజర్ పేటలో ఉన్న కీ.శే. మోటూరు హనుమంతరావు నగరపాలక సంస్థ పాఠశాలను హై స్కూలుగా అప్ గ్రేడు చేస్తూ కౌన్సిల్ తీర్మానం నెం.16/19, తేది.29-05-2006న ఆమోదించినారు. స్కూలులో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి తరగతి గదులు సరిపోవడం లేదు మరియు అప్ గ్రేడ్ చేసినందున అక్కడ ఉన్న రేకుల షెడ్డు తొలగించి తరగతి గదుల సంఖ్య పెంచుతూ పక్కా బిల్డింగ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

తీర్మానము :- ప్రతిపాదన ఆమోదించడమైనది

తీర్మానము నెం.433 తేది: 24-11-06

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-
36వ డివిజన్‌లో వివిధ రోడ్లకు నిర్ణయించిన వీధి పేర్లు తెలియజేస్తూ, నేమ్ బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

తీర్మానము :- ప్రతిపాదన ఆమోదించడమైనది

విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం.380 తేది: 24-11-06

అంశము :

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-
నగరపాలక సంస్థలోని రెవిన్యూ వార్డులను 72 నుండి 36కు కుదించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా గతంలో వలెనే 72 బిల్ కలెక్టర్ల కార్యాలయాలను కొనసాగించవలసిందిగా ప్రతిపాదించడమైనది.

తీర్మానము : ప్రజలకు ఏ విధమైన అసౌకర్యము కలగకుండా 59 ఎలక్షన్ డివిజన్‌లుగా ఏర్పాటు చేయుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం.372 తేది: 24-11-06

అంశము :

శ్రీ పి.గౌతం రెడ్డి,44వ వార్డు మెంబరు, శ్రీ దాసరి దాస్ ప్రకాష్,16వ వార్డు మెంబరు, శ్రీ బొడ్డు అప్పలనాయుడు,15వ వార్డు మెంబరు గార్ల ప్రతిపాదన:-

కృష్ణానది కరకట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న వారిని ఎట్టి పరిస్థితిలోను ఖాళీ చేయించరాదని కోరుచూ ప్రతిపాదించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం.374 తేది: 24-11-06

అంశము :

శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

ప్రజాభీష్టాన్ని పరిగణనలోకి తీసుకొని కృష్ణానది కరకట్ట వాసుల్ని తొలగించేందుకు తీసుకొంటున్న చర్యల్ని నిలుపుదల చేసి 'రిటైనింగ్ వాల్' నిర్మించేందుకు లేదా "మరోకట్ట" (బండ్) నిర్మించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం.381 తేది: 24-11-06

అంశము :

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

కృష్ణలంకలో గల కరకట్ట ప్రాంతములో నివశించు ప్రజలు (వారికి) గత 30 సంవత్సరాలుగా అక్కడే నివశించటం జరుగుతుంది. వారికి మన కార్పోరేషన్ వారు ఒ.డి.ఏ., రోడ్లుని ఏర్పాటు చేయటం మరియు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు వారికి కరంట్ లైన్సు ఇవ్వడం, వారికి ఇంటి పన్ను వేయడం, వారికి మంచి సదుపాయములు కలుగచేసియున్నారు. వాళ్ళని ఇప్పుడు వేరొక చోటికి మార్చే బదులు, వాళ్ళ నివాసానికి ఇబ్బంది కలుగకుండా "రిటైనింగ్ వాల్" ఏర్పాటు చేయటం మంచిది. ఎందుకంటే వాళ్ళు గత 30 సంవత్సరాలుగా వాళ్ళ పిల్లలు చదువు మరియు సిటీకి దగ్గరగా ఉండటం వల్ల వృతి రీత్యా కూడా దగ్గరగా ఉండటం వలన వాళ్ళని వేరొక చోటికి మార్చకుండా, ఉన్న చోటే ఉంచి వారికి "రిటైనింగ్ వాల్" ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

తీర్మానము :

372, 374& 381 } కరకట్ట ప్రాంతము నందలి నివాసములను తొలగించు ప్రక్రియను శాశ్వతముగా నిలుపుదల చేయుటకు నిర్ణయిస్తూ మరొక కట్ట నిర్మాణముపై ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్–88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

...

శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

**69/422–** విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము (కౌన్సిల్)లో చేసిన తీర్మానాలన్నింటిని కమీషనర్ గారు తక్షణమే అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఆర్థికపరమైన అంశాలపై కౌన్సిల్ చేసిన తీర్మానాల అమలుకు కొంత సమయము పట్టినప్పటికి అవినీతి అధికారులపై చేసిన తీర్మానాలను వెను వెంటనే అమలు చేయాలని ప్రతిపాదన.

**70/423–** విజయవాడలో గత సంవత్సరము సెప్టెంబరు నెలలో కురిసిన వర్షాల వల్ల బుడమేరు పొంగి, వరదలతో బుడమేరు పరివాహక ప్రాంతాలు మునిగి భారీగా ఆస్థి నష్టం జరిగి, ఇళ్ళన్నీ నీట మునిగి జన జీవనం స్తంభించి పోయింది. వరదల వల్ల అనేక ప్రాంతాలలో రోడ్లు, డ్రైన్లు దెబ్బతిన్నాయి. సదరు రోడ్లు, డ్రైయిన్లు అభివృద్ధి కొరకు మరియు బుడమేరు వరద ముంపు శాశ్వత నివారణకు రివిట్‌మెంట్ నిర్మాణానికి మున్సిపల్ శాఖా మంత్రివర్యుల వారు ప్రకటించిన రూ.7 కోట్లు వరద సహాయ గ్రాంటు ఇంత వరకు అతీగతీ లేదు.

కావున ఇప్పటికైనా బుడమేరు ముంపు శాశ్వత నివారణకు రివిట్‌మెంట్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని, వరద సహాయ గ్రాంటు రూ.7 కోట్లను తక్షణం ఇవ్వాలని కోరుతూ ప్రతిపాదన.

**71/424–** 31వ డివిజన్‌లో కె.యల్.రావు నగర్ 7వ లైన్ నందు 38 పేద కుటుంబాల వారు గత 30 సంవత్సరాల నుండి నివశిస్తూ, ఆస్థి పన్ను, నీటి పన్ను అప్పటి నుండి కార్పొరేషన్‌కు సక్రమముగా చెల్లిస్తున్నారు. సదరు 7వ లైన్‌లో సిమెంటు రోడ్డు, డ్రైయిన్స్, విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేసినారు. కానీ వీరి ఇళ్ళకు ఇంత వరకు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇవ్వనందున చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై పలుసార్లు లిఖిత పూర్వకముగా విన్నవించుకొనుచున్నాను. వీరి ఇంటి పట్టాల సమస్య పరిష్కరించుట లేదు.

కావున సదరు కె.యల్.రావు నగర్ 7వ లైను నందు నివశించుచున్న 38 అల్పాదాయ పేద కుటుంబాలకు నామమాత్రపు ధరకు రిజిస్ట్రేషన్ సౌకర్యము కల్పించి, ఇళ్ళ పట్టాలు ఇచ్చుటకు తక్షణ చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

**72/425–** 31వ డివిజన్ సిండికేటు బ్యాంకు కాలనీలోని కోళ్ళఫారమ్ రోడ్డు కె.యల్. రావు నగర్ 6వ లైన్ క్రాస్ రోడ్డులో షుమారుగా 30 సంవత్సరముల నుండి 26 అల్పాదాయ పేద కుటుంబాలు చాలీ చాలని ఇళ్ళలో జీవనము సాగిస్తున్నారు. వీరి ఇళ్ళకు ఆస్థి పన్ను, మంచినీరు, రోడ్డు మరియు విద్యుత్ సౌకర్యము కూడా కల్పించారు. కానీ వీరికి ఇంటి పట్టాలు ఇవ్వలేదు. యీ ఇంటి పట్టాలు సమస్యపై సదరు పేదలు అధికారులకు విన్నవించుకొని ఉన్నారు. అలాగనే ది.13–04–2006న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'ప్రజాపథం' కార్యక్రమములో అధికారులకు స్థానికులు లిఖిత పూర్వకముగా ఇంటి పట్టాల సమస్య పరిష్కరించమని ఇచ్చిననూ ఫలితము కల్పించటం లేదు.

కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి, సదరు అల్పాదాయ పేద వర్గాల గృహములను సర్వేచేసి నామమాత్రపు రేటుకు రిజిస్ట్రేషన్ పట్టాలు ఇచ్చు నిమిత్తం సత్వర చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదన.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

**73/426–** 53వ డివిజన్ పరిధిలోని దేవీనగర్‌కు ఎగువున గల గద్దే వెంకట్రామయ్య నగర్, దావులూరి బుచ్చయ్య కాలనీ వాసులకు ఎటువంటి రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారు. వర్షా కాలములో మరియు బుడమేరు ముంపు సమయంలో ఇంటిలో నుండి బయటకు వచ్చేందుకు కూడా వీలులేని పరిస్థితిలో వున్నారు. కనుక వీరికి దేవినగర్ మెయిన్ రోడ్డును కంటిన్యూ చేస్తూ గద్దే వెంకట్రామయ్య నగర్ వరకు రహదారి సౌకర్యం కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**74/427-** **53**వ డివిజన్ పరిధిలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద సింగ్ నగర్ వైపు మరియు రామకృష్ణాపురం వైపున సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించుకొనుటకుగాను దాతల సహకారంతో కళా వేదికలు ఏర్పాటు చేయుటకు అవకాశం కల్పించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, **45**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

**75/428-** **45**వ డివిజన్ మధురానగర్‌లోని డా॥ కె.ఎల్.రావు రైల్వే స్టేషన్ నుండి ప్రతి రోజు అటూఇటూ **16**సార్లు ప్యాసింజర్ రైళ్ళు మరియు పలు ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్, గూడ్స్ ట్రైన్స్ తిరుగుచున్నవి. ఈ స్టేషన్ నుండి ప్రతి రోజు **2000** మందికి పైగా రైల్వే ప్యాసింజర్లు రాత్రి పగలు స్టేషన్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. స్టేషన్‌కు వెళ్ళే రోడ్డు ప్రక్కన ఒక ప్రక్క చివరిదాకా రైల్వే ఖాళీ స్థలం ఉంది. రోడ్డు ప్రక్కన గల రైల్వే స్థలంలో గుబురులుగా చెట్లు పెరిగి అపరిశుభ్రంగా ఉండుట వలన ట్యూబ్‌లైట్ల వెలుతురు చాలక రాత్రిళ్ళు ఆ రోడ్డు గుండా స్టేషన్‌కి వెళ్ళి రావడానికి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారం రైలు పొడవుకన్నా తక్కువగా ఉండుట వలన రైలు ఎక్కిదిగే ప్రయాణికులు చీకటిలో పలు ఇబ్బందులు పడుచున్నారు. కావున స్టేషన్ రోడ్డు (సాయిబాబా కాలని రైల్వే ట్రాక్ ప్రక్కన రోడ్)లోని ట్యూబ్‌లైట్ల స్థానంలో ఎస్.వి. ల్యాంప్స్ ఏర్పాటుచేసి నగరం నుండి మరియు చుట్టు ప్రక్కల పలు గ్రామాల నుండి విజయవాడకు వచ్చు వెళ్ళు ప్రయాణికులకు సౌకర్యం కల్పించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**76/429-** అపరిశుభ్రంగా ఉంటున్న నగరములోని పలు సినిమా హాళ్ళల్లోని టాయిలెట్స్ ప్రతి ఆటకు శుభ్రపరచి దుర్వాసన రాకుండా చేయవలసినదిగా థియేటర్ యజమానులను / నిర్వాహకులను ఆదేశించవలసినదిగాను, నగరరపాలక సంస్థ ఎ.యమ్.ఓ.హెచ్. గార్లను, శానిటరీ ఇన్స్పెక్టర్లును పర్యవేక్షించవలసినదిగాను తద్వారా సినీ ప్రేక్షకుల ఆరోగ్యాన్ని కాపాడుటకు చర్యలు తీసుకొనవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:-

77/430- సింగ్‌నగర్‌కు చెందిన వికలాంగులు, రిక్షా వర్కర్స్, లాగుడు బండ్లు, తోపుడు బండ్లుతో జీవనం సాగిస్తున్నవారు, ముసలి వారు నగరములోనికి వచ్చి తమ కార్యకలాపాలు నిర్వహించుకోవాలంటే ఫ్లై ఓవర్ దాటిరావడం అంటే చాలా ఇబ్బంది కలుగుతుంది. వారికి ప్రత్యామ్నాయ మార్గంగా రామకృష్ణాపురం ఫ్లై ఓవర్ ప్రక్క నుండి పాత సత్యనారాయణ థియేటర్ (ప్రస్తుత సత్యనారాయణ టవర్స్) ప్రక్కన గల కోత మిషన్ ప్రక్క నుండి రైల్వే ట్రాక్ బ్రిడ్జి మొదటి ఖాళీలో నుండి సింగ్‌నగర్ రైల్వే ట్రాక్ ప్రక్కన గల యార్డ్ రోడ్డు వరకు దారిని ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ జి.కోటేశ్వరరావు, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:-

78/431- విజయవాడ నగరపాలక సంస్థ 1996లో చేపట్టిన ఆధునిక కబేళా నిర్మాణం ఇప్పటికి పూర్తి కాకపోవటం అయో'మయం'గా ఉన్నది. సదరు కబేళాలో యంత్ర పరికరాలు, విద్యుత్ ఏర్పాటు మొదలగునవి, ఎప్పటికి అమలులోనికి వస్తాయో అర్థంకాని దుస్థితి నెలకొని ఉన్నది. అలాగనే కేంద్ర ప్రభుత్వము నుండి జమ అయిన గ్రాంట్లు మరియు సదరు ఆధునిక కబేళా పూర్తి చేయు నిమిత్తం ఇంకను రావలసిన గ్రాంట్ల కొరకు ఏ ప్రయత్నాలు చేయుచున్నారో తెలియని పరిస్థితి ఉన్నది. కావున యీ అంశంపై పూర్తి నివేదికను రానున్న సాధారణ సర్వ సభ్య సమావేశం ముందుంచవలసిందిగా కమీషనరు గార్ని కోరుతూ ప్రతిపాదన.

శ్రీ డి.వి.రమణబాబు, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

79/432- విజయవాడ నగరములోని స్వరాజ్య మైదాన్ (PWD GROUNDS) గురించి, దాని విస్తరణ, రక్షణ గురించి కమీషనరు గారు ప్రకటన చేశారు. ఇది గందర గోళాన్ని సృష్టించాయి. ఆ మైదానం పూర్తిగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యములో ఉన్నది. మరి నగరపాలక సంస్థ కమీషనరుగా ఏ బాధ్యతలతో ప్రకటనలు చేశారో పూర్తి వివరాలను కమీషనరు గారు సాధారణ సర్వ సభ్య సమావేశము (కౌన్సిలు) ముందు వెల్లడి చేయాలని ప్రతిపాదన.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

80/433- 36వ డివిజన్‌లో వివిధ రోడ్లకు నిర్ణయించిన వీధి పేర్లు తెలియజేస్తూ, నేమ్ బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి మురపాల సత్యవతి, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

81/434- 58వ డివిజన్ విశాలాంధ్ర కాలనీ రోడ్లు, సైడు డ్రైయిన్లు పాడైనవి. కావున స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున విశాలాంధ్ర కాలనీలో రబ్బీష్ రోడ్లు వేయుచూ, సైడు డ్రైయిన్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

82/435- 58వ డివిజన్ కొత్త రాజీవ్ నగర్‌లో డోరు నెం.2436 నుండి 2476 వరకు సైడు డ్రైయిన్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

83/436- 58వ డివిజన్ రాజీవ్‌నగర్ మెయిన్ రోడ్లు సరియైన లైటింగ్ లేక తరుచుగా దొంగతనాలు, యాక్సిడెంట్‌లు జరుగుచున్నాయి. మెయిన్ రోడ్డులో యస్.వి.ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

84/437- 58వ డివిజన్ విశాలాంధ్ర కాలనీలో వీధి లైట్లు లేక అక్కడ నివశించే వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున వీధి లైట్లు ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి తాడి శకుంతల, 7వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

85/438- 7వ డివిజన్‌లోని రత్నమాంబ వీధి పూర్తిగా పాడైనది. వర్షపు నీరు సైడ్ డ్రైయిన్స్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే సైడ్ డ్రైయిన్స్‌కి ఎస్టిమేట్స్ తయారు చేయవల్సిందిగా కోరుచున్నాను.

86/439- సుప్రీమ్ కోర్టు సూచనల మేరకు వర్కింగ్ ఉమెన్స్ ఉండే అన్ని ప్రాంతాలలో కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కావున విజయవాడ నగరపాలక సంస్థ ఆఫీసులో ఒక ఉమెన్ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

87/440- JNNURM ఫండ్స్‌లో కేటాయించబడిన బేసిక్ సర్వీసెస్ ఫర్ అర్బన్ పూర్ (బి.యస్.యు.పి.) ద్వారా కొండ ప్రాంత మరియు నగరములోని స్లమ్స్‌లో హెల్త్ ఫెసిలిటీస్ పెంచడానికి కొత్త ఆరోగ్య కేంద్రాలు, అందు సిబ్బంధిని కేటాయించాలి. అవుట్ సోర్స్ నుంచి సిబ్బంధిని ఏర్పాటు చేసుకోవచ్చుననే సూచన మేరకు గతంలో పనిచేసిన హెల్త్ వర్కర్స్‌కి నగరములో అన్ని ప్రాంతాలలోనూ అవకాశాలు కల్పించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

88/441- 57వ డివిజన్, ప్రకాష్ నగర్, సంతోషి మాతా గుడి వద్ద గల మున్సిపల్ రిజర్వు స్థలములో గత 25 సంవత్సరముల నుండి పాకలు వేసుకొని నిరుపేదలైన '7' కుటుంబాల వారు నివశించుచూ ఇంటి పన్నులు చెల్లించుచున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అచ్చట నివశించుచున్న వారు తమ పూరి పాకలు రిజిస్ట్రేషన్ కొరకు ఫీజులు చెల్లించియున్నారు. కావున వీరికి కూడా ఇళ్ళ పట్టాలు ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు, శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు, శ్రీ యన్.సుబ్బరాజు, 12వ వార్డు, శ్రీ బి.జగన్నాథం, 25వ వార్డు, శ్రీ కె.అంబేద్కర్, 3వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:-

89/442- మన విజయవాడ నగరము నుండి ప్రప్రధమముగా "వరల్డ్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్-2007" ఆస్ట్రేలియాలో జరుగు ఈ ప్రపంచ కప్ పోటీలకు 50 మీటర్లు, 100 మీటర్ల ఫ్రీ స్టైయిల్ విభాగములో మన నగరమునకు చెందిన హరి జయప్రకాష్ నారాయణ ఎంపిక జరుగుట మన నగర ప్రజలు ఎంతో గర్వించదగ్గ విషయము.

ఇటువంటి అత్యుత్తమ ప్రపంచ స్థాయీ క్రీడాకారులకు మన నగరపాలక సంస్థ తరపున తగిన ఆర్థిక సహాయము చేసి ఇటువంటి క్రీడాకారులను ప్రోత్సహించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

90/443- 36వ డివిజన్ ఫ్రైజర్ పేట కీ.శే.మోటూరు హనుమంతరావు నగరపాలక సంస్థ స్కూలు పై బాగం వద్ద కొండ ప్రాంతములో ఉన్న రిటైనింగ్ వాల్ ఇటీవల విస్తారంగా పడిన వర్షాలకు పడిపోయినది. రిటైనింగ్ వాల్‌తో పాటు ఒక కరెంట్ స్తంభం కూడా పడిపోయినది. అలాగే ఫ్రైజర్ పేట స్కూలు ప్రక్క వీధిలో షేక్.ప్యారీ ఇంటి వద్ద రిటైనింగ్ వాలు మరొకటి కూడా పడిపోయినది. రిటైనింగ్ వాల్సు పడిపోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు, భయాందోళనకు గురి అవుచున్నారు. కావున వెంటనే రిటైనింగ్ వాల్సు రెండు చోట్ల నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఎస్.పి.గ్రిటన్,18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

91/444- 18వ డివిజన్‌లోని రెవిన్యూ కాలనీ 1వ రోడ్డుగా మరియు క్రాస్ రోడ్డుగా పిలువబడే ఈ రెండు రోడ్డులకు సి.సి.సైడ్ డ్రైయిన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ రెవిన్యూ కాలనీ 1వ రోడ్డు మరియు దాని క్రాస్ రోడ్డుకు ఇరు వైపుల సైడ్ డ్రైయిన్స్ లేనందున రోడ్ల మీద వర్షపు నీరు నిలిచిపోయి పాదచారులకు మరియు ట్రాఫిక్‌కి ఇబ్బంది కలుగుచున్నందున ఈ రోడ్డులకు వర్షపు నీరు సైడ్ డ్రైయిన్స్‌లోనికి వెళ్ళులాగున త్వరగా సైడ్ డ్రైయిన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ, ఈ రోడ్లకు డోరు నెం.40-5-19/15 నుండి 40-6-21/1 వరకు సి.సిసైడ్ డ్రైయిన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

92/445- 18వ డివిజన్‌లోని కో-ఆపరేటివ్ ఎంప్లాయిస్ కాలనీ రోడ్డు నెం.1వ రోడ్డుగా పిలువబడే "కెనరా బ్యాంక్" రోడ్డుకి ఇరువైపుల సి.సి. సైడ్ డ్రైయిన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ రోడ్డుకి ఇప్పటి వరకు మురుగు నీరు వర్షపు నీరు పోయే అవకాశము లేనందున వర్షపు నీరు మరియు మురుగు నీరు రోడ్డు మీద నిలబడుట వలన ఆ ప్రాంతము ప్రజలు చాలా ఇబ్బంధులు పడుచున్నారు. కావున ఈ వీధి డోరు నెం.40-5-27 నుండి 40-5-35 వరకు ఇరువైపుల సి.సి.సైడ్ డ్రైయిన్స్ నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

93/446- 18వ డివిజన్‌లోని కో-ఆపరేటివ్ ఎంప్లాయిస్ కాలనీ , 2వ రోడ్డు డోరు నెం.40-6/3-1 నుండి డోరు నెం.40-5-19/23 వరకు రోడ్డుకి ఇరు వైపుల సి.సి. సైడ్ డ్రైయిన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ రోడ్డుకి ఈ నాటికి మురుగు నీరు, వర్షపు నీరు రోడ్డు మీదనే ప్రవహించుచున్నది. కనుక రోడ్డుకి ఇరు వైపుల ప్రజల సౌకర్యార్థము సైడ్ డ్రైయిన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

<u>ది.24-11-2006 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>

94/447- నగరములోని డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచుటకుగాను మొదటి దశగా, అవుట్‌ఫాల్ డ్రైనులు నిర్మించుటకు రూ.50.00 కోట్లతో సమగ్ర ప్రాజెక్టు రిపోర్టును తయారుచేసి నిధుల కొరకు JNNURM పథకము నందు పొందుపరచుట జరిగినది. ఈ పథకమును భారత ప్రభుత్వము వారు రూ.49.12 కోట్లకు ఆమోదము తెలిపియున్నారు.

మరియు నగరములోని, అంతర్గత డ్రైనేజిని ఏర్పాటు చేయుటకు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక కన్సల్టెన్సీ ద్వారా తయారు చేయించి JNNURM పథకము నందు పొందుపరచుటకు తగిన చర్యలు తీసుకొనుట జరుగుచున్నది.

కావున ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఇ9-325/2006)

95/448- హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము 1955 నందలి సెక్షన్ 226 (3) ననుసరించి ప్రతి 5 సంవత్సరములకు నగరము నందలి అన్ని భవనములు, స్థలములు, ఆస్థులపై ఆస్థి పన్నును సవరణ చేయవలసియున్నది. విజయవాడ నగరపాలక సంస్థ నందు 2001-2002 సంవత్సరము నందు చివరిసారిగా పన్ను రివిజను చేయబడి ఇప్పటికే ఐదు సంవత్సరములు పూర్తి అయినందున మరియు శ్రీయుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు కూడా జి.ఓ.యం.యస్. నెం.512, తేది: 29-9-2006గా గల ఉత్తర్వులలో అన్ని నగరపాలక సంస్థలను ఆస్థి పన్ను రివిజను చేయవలసినదిగా ఆదేశించియున్నందున సదరు ఆస్థి పన్నుల రివిజను చేపట్టుటకు ఈ క్రింది పేర్కొనబడిన తాత్కాలిక షెడ్యూలును నిర్ణయించడమైనది.

| వ.నెం. | చేపట్టవలసిన పని | పూర్తి చేయు తేది |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1 | నగరమును జోనులుగా విభజించు ప్రతిపాదన తయారు చేయుట | 07-12-2006 |
| 2 | ప్రస్తుత అద్దె విలువలకై 20% శాంపుల్ సర్వే నిర్వహించే డేటా సేకరణ | 28-02-2007 |
| 3 | జోన్ల వారీ అద్దె విలువలను నిర్ణయించుటకు ప్రతిపాదన తయారు చేయుట | 31-03-2007 |
| 4 | జోన్ల వారీ వివరములు, ఫ్లింత్ ఏరియా రేట్ల ఫారము 'ఎ' నందు నోటిఫికేషను ప్రచురణ | 15-04-2007 |

| 1 | 2 | 3 |
|---|---|---|
| 5 | నోటిఫికేషను తదుపరి వచ్చు అభ్యంతరములు / సలహాలు పరిశీలించి పరిష్కరించుట | 15-05-2007 |
| 6 | ఫైనల్ నోటీఫికేషను ప్రచురణ | 16-05-2007 |
| 7 | ఫారము 'బి' నందు అసెస్మెంట్ల వివరములు నమోదు చేసి అసెస్మెంటు రిజిష్టర్ల తయారీ | 30-06-2007 |
| 8 | సెక్షను 218 ననుసరించి వారు వారి అసెస్మెంటు పుస్తకము నోట్పై చేయుట | 15-07-2007 |
| 9 | కొత్త జోనల్ రేట్ల ప్రకారము స్పెషల్ నోటీసులు తయారు చేసి పంపుట | 30-09-2007 |
| 10 | రివిజను పిటీషనుల స్వీకరణ మరియు పరిష్కారము | 30-11-2007 |

సదరు విషయమును కౌన్సిల్ వారి సమాచారము నిమిత్తము ఉంచబడిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఎ1-64638/2006)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

**96/449 –** విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక ఖాళీ స్థలములు, మార్కెట్ కాంప్లెక్సులు నిరుపయోగముగా వుండి వాటిపై ఏ విధమైన (లేదా ఆశించిన ప్రతిఫలము) ఆదాయము రాకపోవుటయే గాక కొంతమేర ఆక్రమణలు జరుగు అవకాశము కూడా కలదు.

సదరు ఖాళీ స్థలములు, మార్కెట్లు మొదలైనవి అతి విలువైనవి అయి వుండి వాటిపై తగినంత ఆదాయము రాకపోవుటచే పై వాటిని గరిష్ట స్థాయిలో ఉపయోగించుకొనుటకుగాను అందు వివిధ కరములైన ఆదాయము యిచ్చు నిర్మాణములు చేపట్టవలసిన అవసరము ఎంతైనా కలదు.

కావున సదరు స్థలములను పై విధముగా అభివృద్ధి చేయు క్రమములో ప్రస్తుతము కార్పోరేషను వారి ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము వారిచే ప్రోత్సాహించబడుచున్న పబ్లిక్, ప్రయివేట్ సంస్థల భాగస్వామ్యముతో అత్యాధునిక షాపింగ్ మాల్స్, మల్టిప్లెక్స్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు మొదలగు నిర్మాణములు చేపట్టి కార్పోరేషనుకు ఆదాయ వనరులు వచ్చుటకు హైదరాబాద్ మరియు విశాఖపట్నం నగరములలో పి.పి.పి. విధానములో చేపట్టిన చర్యలవలే యిచ్చుట కూడా తగిన చర్యలు తీసుకొనవలసిన అవసరమున్నది.

అందుపై గవర్నరుపేట యందు గల బీసెంట్ రోడ్డు ప్రాంతము నగరములోనే అతి ముఖ్యమైన వ్యాపార కూడలి అయినందున సదరు రోడ్డు నందు గల స్థలముల విలువ నగరములోని అతి ఎక్కువ అయివున్నదనియూ.

సదరు బీసెంట్ రోడ్డు నందు ఈ క్రింది ఆస్తులు నగరపాలక సంస్థకు కలవు.

| | | | |
|---|---|---|---|
| 1) | మహంతీ మార్కెట్ (చేపల మార్కెట్) | -- | 1735 చ.గ.లు సుమారుగా |
| 2) | గోవిందరాజులు మార్కెట్ | -- | 1863 ,, |
| 3) | అన్సారీ పార్కు | -- | 1958 ,, |
| 4) | వి.హెచ్.ఆర్. కాంప్లెక్సు | -- | 1722 |

సదరు పై నాలుగు స్థలములలో ఒకటైన అన్సారీ పార్కు స్థలముపై ఏ విధమైన ఆదాయము వచ్చుట లేదు. మిగిలిన మూడు ఆస్తులపై కూడా సదరు ఏరియాలో వున్న స్థలము విలువకు సరిపడా నగరపాలక సంస్థకు అదాయము రానందున సదరు మొత్తము స్థలములలో వివిధ రకములైన ఆదాయమును యిచ్చు నిర్మాణములు చేపట్టి అచ్చుట గల డిమాండు విలువకు సరిపడా ఆదాయము పొందవలసిన అవసరము నగరపాలక సంస్థకు ఎంతైనా గలదు.

కావున అందుబాటులో గల సదరు 4 స్థలములలో 3 అత్యాధునిక టవర్స్ మరియు కమ్యూనిటి కన్‌స్ట్రక్షన్స్ అయిన పార్కు-కం-ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్, ఫుడ్ కోర్టు మరియు యితర ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణములను ప్రజల సెంటిమెంట్లు మరియు ఆక్యుపెన్సీని కూడా దృష్టిలో పెట్టుకొని సాయిల్ టెస్టింగ్ ప్రకారము ఎంతవరకు ఎన్ని ఫ్లోర్లును నిర్మించవచ్చుననే రిపోర్టులపై ఆధారపడి, ప్రస్తుతము సదరు కాంప్లెక్సులలో మరియు మార్కెట్‌లలో వ్యాపారము చేసుకొనుచున్న వారి హక్కులకు భంగము వాటిల్లకుండా మరియు పై నాలుగు నిర్మాణములను కలుపుచూ అప్ బ్రిడ్జిలతో, కోస్తా జిల్లాలలోనే పేరు ప్రఖ్యాతలు గల టవర్సును పి.పి.పి. విధానములో నిర్మించుటకుగాను అనుమతి కొరుచూ కార్పోరేషను వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-44842/05.)

విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం.447 తేది: 25-11-2006.

అంశము:-

నగరములోని డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచుటకుగాను మొదటి దశగా, అవుట్‌ఫాల్ డ్రైనులు నిర్మించుటకు రూ.50.00 కోట్లతో సమగ్ర ప్రాజెక్టు రిపోర్టును తయారుచేసి నిధుల కొరకు JNNURM పథకము నందు పొందుపరచుట జరిగినది. ఈ పథకమును భారత ప్రభుత్వము వారు రూ.49.12 కోట్లకు ఆమోదము తెలిపియున్నారు.

మరియు నగరములోని, అంతర్గత డ్రైనేజిని ఏర్పాటు చేయుటకు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక కన్సెల్టెన్సీ ద్వారా తయారు చేయించి JNNURM పథకము నందు పొందుపరచుటకు తగిన చర్యలు తీసుకొనుట జరుగుచున్నది.

కావున ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఇ9-325/2006)

తీర్మానము :- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

సం./- మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

ది.24-11-2006 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

<u>సభ్యుల హాజరు</u>

1. శ్రీమతి మల్లిక బేగం
మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్,
డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి తాడి శకుంతల,
9. శ్రీమతి నల్లూరి ఉషారాణి
10. శ్రీమతి కోనేరు రమాదేవి
11. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
12. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
13. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
14. శ్రీమతి కోగంటి విమలకుమారి
15. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
16. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
17. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
18. శ్రీ మాగంటి వెంకట నరసింహరావు
19. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
20. శ్రీమతి కాజా సరోజ
21. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
22. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
23. శ్రీ అడపా శేషగిరి
24. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
25. శ్రీ కోరాడ రామ్మోహన రావు
26. శ్రీ బుద్దా జగన్నాథం
27. శ్రీ యలకల చలపతి రావు
28. శ్రీ ఖాదర్
29. శ్రీ పత్తి నాగేశ్వర రావు
30. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
31. శ్రీ తాజ్‌నోత్ దాసు
32. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
33. శ్రీమతి కోళ్ళ సుధారాణి
34. శ్రీ షేక్ కరిముల్లా
35. శ్రీమతి సుఖమంచి శైలజ
36. శ్రీమతి చిలకా సలోమి
37. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
38. శ్రీ బోయి సత్యబాబు
39. శ్రీ మహదేవు అప్పాజీరావు
40. శ్రీ నూకల నాగేశ్వర రావు
41. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
42. శ్రీ కునుకు రాజశేఖర్
43. శ్రీమతి వీరమాచినేని లలిత
44. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
45. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
46. శ్రీ సామంతపూడి నరసరాజు
47. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
48. శ్రీ మీసాల రాజేశ్వర రావు
49. శ్రీ దోనేపూడి శంకర్
50. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
51. శ్రీ ఎరుబోతు రమణారావు
52. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
53. శ్రీ గోగుల రమణారావు
54. శ్రీ చిగురుపాటి బాబూరావు
55. శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి
56. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
57. శ్రీమతి మురిపాల సత్యవతి
58. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

<u>ఎక్స్-ఆఫిషియో సభ్యులు</u>:-

59. శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ.,
విజయవాడ పశ్చిమ నియోజక వర్గము.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u>:-

60. శ్రీ సంపర రామ్మోహన రావు
61. శ్రీమతి చలపాటి లలితా దేవి
62. శ్రీమతి కడియం చారమ్మ
63. శ్రీ మునీర్ అహ్మద్

సభకు మేయరు శ్రీమతి మల్లిక బేగం గారు అధ్యక్షత వహించిరి.

1/354 ధృవపరచడమైనది

2/355 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

3/356 ప్రశ్నలు - జవాబులు

ఈ క్రింది అంశములను అందరు సభ్యుల ఆమోదముతో ముందుగా చర్చించుటకు అధ్యక్షులు ఆమోదించినారు.

52/405 & 95/448 ఆస్తిపన్ను రివిజన్ చేయుటకు ప్రభుత్వం వారు విడుదల చేసిన జి.ఓ. 512ను విజయవాడ నగరంలో అమలు పరచాల్సిన అవసరం లేదని భావిస్తూ, ఇటీవల కాలంలోనే ఆస్తిపన్ను విధింపుపై విజయవాడ నగరంలోని దాదాపు 80 శాతం అసెస్మెంట్లను రివైజ్ చేయటం జరిగినది. కావున తిరిగి మరల రివిజన్ చేయవలసిన అవసరంలేదని తెలియచేస్తూ, జి.ఓ.నెంబరు 512ను విజయవాడ నగరపాలక సంస్థకు మినహాయించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

19/372, 21/374& 28/381 కరకట్ట ప్రాంతము నందలి నివాసములను తొలగించు ప్రక్రియను శాశ్వతముగా నిలుపుదల చేయుటకు నిర్ణయిస్తూ మరొక కట్ట నిర్మాణముపై ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

పై అంశముపై టి.డి.పి. సభ్యులు తమ నిరసనను తెలియజేయుచూ సభ నుండి వాకౌట్ చేసినారు.

4/357 తిరస్కరించడమైనది

5/358 తిరస్కరించడమైనది

6/359 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

7/360 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

8/361 రికార్డు చేయడమైనది

పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ సిహెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u> :

" సమాచారన్ని రికార్డు చేస్తూ, స్టేట్ లెవిల్ శాంక్షన్ కమిటీ మూడవ సమావేశములో ఆమోదించిన హౌసింగ్ కేటగిరిలో కృష్ణా కరకట్ట, బుడమేరు, కాలువ ఒడ్డుల ఇళ్ళు తొలగించు అంశముపై విభేధిస్తూ , ఆ ఇళ్ళను శాశ్వతముగా తొలగించకూండా ఇళ్ళు లేని పేదలకు 15 వేల ఇళ్ళు కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది "

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, **53** మంది సభ్యులుకు గాను **18** మంది సభ్యులు అనుకూలముగా ఓటు చేసినారు.

కావున పై సవరణ తీర్మానము వీగిపోయినదని ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

9/362 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

10/363 ప్రస్తుతం పనిచేయుచున్న 24 గ్రూపుల వారిచే రాత్రి పూట పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు వీరిచే మెరుగైన పనులు చేయించుట కొరకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది

11/364 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

12/365 రికార్డు చేయడమైనది

<u>సభాధ్యక్షుల వారు మేజారిటి సభ్యుల ఆమోదముతో సభను ది.25-11-2006 శనివారం ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసినట్లు ప్రకటించినారు.</u>

ది.25-11-2006 శనివారం ఉదయం 10-30 గంటలకు వాయిదా వేయబడిన సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ హాజరైనారు.

1. శ్రీమతి తాడి శకుంతల, 2. శ్రీ అడపా శేషగిరి, 3. శ్రీమతి కోళ్ళ సుధారాణి, 4. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్, కో-ఆప్టెడ్ మెంబర్లు: 1. శ్రీ కోరాడ విజయకుమార్, 2. శ్రీమతి చలపాటి లలితా దేవి మరియు ఎక్స్-ఆఫిషియో మెంబర్లు: 1. శ్రీ లగడపాటి రాజగోపాల్, 2. శ్రీ షేక్ నాసర్ వలీ, 3. శ్రీ వంగవీటి రాధాకృష్ణ, 4. శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గార్లు.

13/366 ప్రతిపాదన ఆమోదించడమైనది

14/367 29-5-2006న జరిగిన సర్వ సభ్య సమావేశం నందు తీర్మానం నెం.14/17, 42/45 లందు తీర్మానం చేయడం జరిగినది

15/368 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

16/369 ప్రతిపాదన ఆమోదించడమైనది

17/370, 18/371, 26/379 & 79/432 -కార్పొరేషన్ వారు పిలిచిన ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్‌ను రద్దు పర్చుచూ స్వరాజ్య మైదానంలో ఉన్న అన్ని ఆక్రమణలు తొలగించవలసినదిగాను స్వరాజ్య మైదానము యొక్క ప్రతిపత్తిని కాపాడుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది

19/372 4వ అంశముగా చర్చించడమైనది.

20/373 దోమల నివారణ కొరకు తక్షణమే తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది

21/374 4వ అంశముగా చర్చించడమైనది.

22/375 ప్రతిపాదన ఆమోదించడమైనది.

23/376 ప్రతిపాదన ఆమోదించడమైనది.

24/377 ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించడమైనది.

25/378 ప్రతిపాదన ఆమోదించడమైనది.

26/379 4వ అంశముగా చర్చించడమైనది.

27/380 ప్రజలకు ఏ విధమైన అసౌకర్యము కలగకుండా 59 ఎలక్షన్ డివిజన్‌లుగా ఏర్పాటు చేయుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

28/381 4వ అంశముగా చర్చించడమైనది.

29/382 ప్రతిపాదన ఆమోదించడమైనది.

30/383 ప్రతిపాదన ఆమోదించుచూ అవసరమైన చోట్ల కొండ ప్రాంతములో పడిపోయిన రిటైనింగ్ వాల్స్‌ను పునర్నిర్మాణము చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

31/384 ప్రతిపాదన ఆమోదించడమైనది
32/385 ప్రతిపాదన ఆమోదించడమైనది
33/386 ప్రతిపాదన ఆమోదించడమైనది
34/387 ప్రతిపాదన ఆమోదించడమైనది
35/388 ప్రతిపాదన ఆమోదించడమైనది
36/389 ప్రతిపాదన ఆమోదించడమైనది
37/390 ప్రతిపాదన ఆమోదించడమైనది
38/391 ప్రతిపాదన ఆమోదించడమైనది

39/392 ప్రతిపాదన ఆమోదించుచూ జె.యన్.యన్.యు.ఆర్.యం. నిధులతో మొదటి విడతగా తలపెట్టిన పనులలో యు.జి.డి. స్కీమ్ క్రింద సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది

40/393 ప్రతిపాదన ఆమోదించడమైనది
41/394 ప్రతిపాదన ఆమోదించడమైనది
42/395 ప్రతిపాదన ఆమోదించడమైనది
43/396 ప్రతిపాదన ఆమోదించడమైనది
44/397 ప్రతిపాదన ఆమోదించడమైనది
45/398 ప్రతిపాదన ఆమోదించడమైనది
46/399 ప్రతిపాదన ఆమోదించడమైనది
47/400 ప్రతిపాదన ఆమోదించడమైనది
48/401 ప్రతిపాదన ఆమోదించడమైనది
49/402 ప్రతిపాదన ఆమోదించడమైనది

50/403 ప్రతిపాదన ఆమోదించడమైనది
51/404 ప్రతిపాదన ఆమోదించడమైనది

52/405 4వ అంశముగా చర్చించడమైనది.

53/406 ప్రతిపాదన ఆమోదించడమైనది

54/407 ఇందుకు సంబంధించి పూర్తి వివరములతో (Technical) తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది

55/408 ప్రతిపాదన ఆమోదించడమైనది

56/409 ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించడమైనది.

57/410 ప్రతిపాదన ఆమోదించడమైనది

58/411 ప్రతిపాదన ఆమోదించుచూ కేంధ్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు రావలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది

59/412 అవసరమైన చోట్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది

60/413 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

61/414 అవసరమైన చోట్ల బోరింగ్ పంపులు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది

62/415 ప్రతిపాదన ఆమోదించడమైనది.

63/416 సదరు ప్రసూతి వైద్య శాలలలో ఆక్సిజన్ సిలెండర్‌లు ఏర్పాటు చేయవలసినదిగానూ మరియు కరెంటు పోయినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది

64/417 ప్రతిపాదన ఆమోదించడమైనది
65/418 ప్రతిపాదన ఆమోదించడమైనది

66/419 కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

67/420 ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించడమైనది.

68/421 ప్రతిపాదన ఆమోదించడమైనది
69/422 ప్రతిపాదన ఆమోదించడమైనది

70/423 బుడమేరు ముంపు శాశ్వత నివారణకు తగు చర్యలు చేపట్టవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది

71/424 ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించడమైనది.
72/425 ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించడమైనది.

73/426 ప్రతిపాదన ఆమోదించడమైనది

74/427 కమీషనరు గారు పరిశీలించి తగు నిర్ణయం గయకోనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

75/428 ప్రతిపాదన ఆమోదించడమైనది
76/429 ప్రతిపాదన ఆమోదించడమైనది

77/430 కమీషనరు గారు పరిశీలించి తగు నిర్ణయం గయకోనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

78/431 ప్రతిపాదన ఆమోదించడమైనది

79/432 17వ అంశము నందు చర్చించడమైనది.

80/433 ప్రతిపాదన ఆమోదించడమైనది
81/434 ప్రతిపాదన ఆమోదించడమైనది
82/435 ప్రతిపాదన ఆమోదించడమైనది

83/436 లైటింగ్ కమిటీకి రిఫర్ చేయడమైనది
84/437 లైటింగ్ కమిటీకి రిఫర్ చేయడమైనది

85/438 ప్రతిపాదన ఆమోదించడమైనది
86/439 ప్రతిపాదన ఆమోదించడమైనది

87/440 ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించడమైనది.

88/441 వాయిదా వేయడమైనది

89/442 ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించడమైనది.

90/443 ప్రతిపాదన ఆమోదించడమైనది
91/444 ప్రతిపాదన ఆమోదించడమైనది
92/445 ప్రతిపాదన ఆమోదించడమైనది
93/446 ప్రతిపాదన ఆమోదించడమైనది

94/447 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

95/448 4వ అంశముగా చర్చించడమైనది.

96/449 వాయిదా వేయడమైనది.

సభాధ్యక్షుల వారు రాత్రి గం.**6.45** ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

మేయరు మరియు సభాధ్యక్షులు.

విజయవాడ నగరపాలక సంస్థ,
తేది: 22-11-2006.

## "ఎర్రాట"

ది.24-11-2006న ఉదయం 10.30 ని॥లకు జరుగబోవు "సాధారణ సర్వ సభ్య సమావేశపు" ఎజెండాలో పొందుపర్చబడిన అంశముల నెం.65/418 మరియు 66/419లు గల ప్రతిపాదనలు గౌరవ సభ్యులు శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారిచే ప్రతిపాదించబడిన అంశములుగా చదువుకొనవలసినదిగా సభ్యులందరినీ కోరడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి, 22/11/06
విజయవాడ నగరపాలక సంస్థ.

22.11.06

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:- కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు వార్డు కమిటీ సెక్రటరీలకు మరియు అందరు సూపరింటెండెంటులకు,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.